కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 29, ఆగస్టు 2023 | 16 పేజీలు


## ప్రజావాణి కార్యక్రమానికి 287 ఫిర్యాదులు



2వ పేజీలో...

### కొత్త కోడళ్ళకు తప్పని

# ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ళు గడిచిపోతున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేరున జారీ చేసిన రేషన్ కార్డులే నేటికి చలామణి అవుతున్నాయి. రేషన్ కార్డులు లేని లబ్ధిదారులు రేషన్ సరుకుల కోసం పడుతున్న హరిగోసలు అన్నీ ఇన్నీ కావు. కొత్తగా పెళ్ళిళ్ళు చేసుకుని అత్తగారింటికి వెళ్ళిన నిరుపేద కొత్త కోడళ్ళకు ఏళ్ళు గడిచిపోతున్న రేషన్ కార్డుల జాబితాల్లో చోటు దక్కని పరిస్థితి గ్రామాల్లో నెలకొన్నది. ఇది ఇలా ఉంటే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంకురార్పణ చేసిన గృహలక్ష్మి పథకంలో దరఖాస్తు చేసుకోవాలంటే ప్రతి మహిళా ఖచ్చితంగా రేషన్ కార్డులో పేరు కలిగి ఉండాలనే నిబంధనలు ఉండడంతో గూడు లేని నిరుపేదలు దరఖాస్తు చేయలేక వెనుతిరిగిన సంఘటనలు గ్రామాల్లో కోకొల్లలుగా ఉన్నాయి.

- ఏళ్ళు గడుస్తున్నా అందని ఆహార భద్రత కార్డులు
- పేదోడికి తప్పని నిరీక్షణలు
- కార్యాలయాల్లోనే మూలుగుతున్న దరఖాస్తులు
- కనికరం చూపని అధికార గణం



2 లో..

### ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను

# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై రాష్ట్ర ప్రభుత్వ సిఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్**

2 లో..




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్‌లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

- క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికే పోటీలు
- ఓటమి గెలుపునకు నాంది
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ప్రతిభావంతులైన క్రీడాకారులుగా తయారుచేసి గ్రామస్థాయి, జిల్లా స్థాయి నుండే కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష పేర్కొన్నారు.

## దేశ రక్షణలో భాగస్వాములు కావడం అభినందనీయం

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో దేశ రక్షణతో భాగస్వాములు కావడం అభినందనీయం అని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కొత్తపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ వారు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి మంత్రి గంగుల ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.



8 లో..

# కొత్త కోడళ్ళకు తప్పని ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా పెళ్ళిళ్ళు చేసుకుని అత్తగారింటికి వెళ్ళిన మహిళల పేర్లను గుర్తించి సకాలంలోకి రిజిష్టర్‌లో పేరు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు తిరిగి అత్తగారింటికి వెళ్ళి నూతన రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి నూతన రేషన్ కార్డులు జారీ చేయకపోవడం కాకుండా కనీసం ఇప్పటి వరకు అత్తగారి పేరిట ఉన్న రేషన్ కార్డులో సైతం యూనిట్లు చేర్చడం లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వ అమలు చేసే ప్రతి సంక్షేమ పథకంలో రేషన్ కార్డు కలిగి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. గత తొమ్మిదేళ్ళుగా కొత్త కోడళ్ళకు రేషన్ కార్డులు జారీ చేయడానికి సంబంధించిన అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ కార్డులో పేర్లు తొలగిస్తున్న అధికారులు తిరిగి అత్తగారింటికి వెళ్ళిన భర్త రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు చేయాల్సి ఉన్నా ఏళ్ళు గడిచిపోతున్న నమోదులు జరగడం లేదు. కొత్తగా రేషన్ కార్డుల కోసం వచ్చిన ధరఖాస్తులు తహసిల్దార్‌ల కార్యాలయాల్లోనే మూలుగుతున్నాయి. ఫలితంగా దినం పనిచేస్తే పూటగడవని గ్రామీణ పేద ప్రజానీకం కొత్త రేషన్ కార్డులు కోసం ధరఖాస్తులు చేసుకుని ఏళ్ళ తరబడి నిరీక్షణలు చేస్తున్న లబ్ధిదారుల పట్ల అధికార యంత్రాంగం కనికరం చూపడం లేదు. లబ్ధిదారుల నూతన రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుని ఏళ్ళ తరబడి నుండి నిరీక్షణలు చేయాల్సిన దుస్థితి నెలకొన్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. నిలువ నీడ లేని నిరుపేదలను అక్కున చేర్చుకుని కడుపునిండా అన్నం పెట్టాలనే సంకల్పంతో జారీ చేస్తున్న ఆహార భద్రత కార్డుల అధికారుల అలసత్వంతో ఏళ్ళ తరబడి నుండి రేషన్‌కార్డులు అందడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ళు గడిచిపోతున్నా కుటుంబసభ్యులు కలిగిన వివరాలు, ఫోటోలతో ముద్రణ చేసిన కార్డుల జారీకి అధికారులు అడుగులు ముందుకు వేయడం లేదు. రేషన్ కార్డులో లబ్ధిదారులు ఎవరైనా చనిపోయినా, పెళ్ళి అయ్యి ఇతర గ్రామాలకు వెళ్ళిన వారిని అధికారులు గుర్తిస్తూ సదరు లబ్ధిదారుల వివరాలకు రిజిష్టర్ నుండి తొలగిస్తున్నారు. అదే కొత్త రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు కార్డులు జారీ చేయడానికి అధికార యంత్రాంగం మాత్రం ప్రభుత్వం నుండి అనుమతులు లేవని దాటవేస్తుండడంతో తమ గోస ఎవ్వరికి చెప్పుకోవాలని అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జారీ చేసిన రేషన్ కార్డుల్లో తప్పిపోయిన కుటుంబసభ్యుల వివరాలతో పాటు ఉమ్మడి కుటుంబం నుండి విడిపోయి వేరు వేరుగా జీవనం గడుపుతున్న లబ్ధిదారులు కుటుంబ సభ్యుల వివరాలతో కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలంటూ మీ సేవా కేంద్రాల ద్వారా అనేక మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల జారీకి పచ్చజెండా ఊపీ నిలువ నీడ లేని లబ్ధిదారులను అపదకాలంలో అక్కున చేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గృహలక్ష్మి పథకంలో ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలపై విచారణ జరుపకముందే పెళ్ళై అత్తాగారింటికి వచ్చి నూతన రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు తక్షణమే కార్డులు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి

మొదటి పేజీ తరువాయి..





సోమవారం రోజున చలో మైదాన్ జాతీయ క్రీడల దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా పాత బస్టాండ్ గొల్లపల్లి రోడ్డు ఏరియాలో గల వివేకానంద మినీ స్టేడియంలో క్రీడా అవగాహన సభ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి సంబంధిత ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు హాజరయ్యారు.ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు చదువుల పట్ల ఎంత శ్రద్ధ చూపిస్తారో క్రీడలలో కూడా అంతే ఆసక్తిని కనబరిచి మానసిక శారీరక ఆరోగ్య ధృడత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.అత్యధిక జనాభా గల భారతదేశం క్రీడాకారులు మెడల్స్ సాధించడంలో ఇతర దేశాలకు పోటీపడాలన్నారు.మన కెరియర్‌ను దిశా నిర్దేశం చేసేవి చదువుతో పాటు క్రీడలు కూడా ఒక భాగమేనని అన్నారు.383 గ్రామ పంచాయతీలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,యువత కళాశాలలో ఏ రంగంలో జిజ్ఞాసను మక్కువను పరిగణలోకి తీసుకొని క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులు ప్రిన్సిపల్‌దేనని వివరించారు.జిల్లాలో 131 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వ పాఠశాలలకు పీఈటీలకు టీచర్స్‌కు కొంత సపోర్టుగా రూ.10 వేలు మంజూరు చేస్తున్నారని చెప్పారు.యువత క్రీడల్లో ప్రతిభ కనబరిచి క్రీడాకారులకు నిలయం జగిత్యాల జిల్లా అనే రీతిలో ప్రతిభ కనపరచాలని కొనియాడారు.అనంతరం స్వీప్ కార్యక్రమం గురించి యువతకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ క్రీడాకారులను శాలువాలతో ఎమ్మెల్యే,కలెక్టర్‌లు సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి డాక్టర్ రవి అన్ని పాఠశాలల కళాశాలల ప్రిన్సిపల్స్ వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.




# శాస్త్ర సాంకేతిక రంగం వైపు మొగ్గుచూపాలి

## చంద్రయాన్3లో పాల్గొన్న గార్లబిడ్డ ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణ

**గార్ల, ఆగష్టు28 ప్రభాతవార్త:** కృషి పట్టుదలతో చదువుతు ఉన్నత విద్యలో శాస్త్రసాంకేతిక రంగం వైపు మొగ్గుచూపి భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా శాస్త్రసాంకేతిక రంగంలో ప్రపంచస్థాయిలో మనదేశాన్ని అగ్రస్థాయిలో నిలబెట్టుటకు ప్రతిఒక్కరు లక్ష్యంగా ఎదగాలని గార్ల ముద్దుబిడ్డ ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త గంజి వెంకట నారాయణ విద్యార్థులకు సూచించారు. చంద్రయాన్3 చంద్రమండలంలో అనుకున్న లక్ష్యంను విజయవంతంగా పూర్తిచేసి విజయం సాధించినందుకు అందులో గార్లవాసి తన వంతుగా కృషి చేసినందుకు గర్వపడుతు సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సన్మాన కార్యక్రమంపర్పాటు చేశారు. ఈసందర్భంగా గార్లవాసి శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణ మాట్లాడుతు స్థానిక జిల్లా పరిషత్ దేవాలయం లాంటి పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి ఇస్రోశాస్త్రవేత్తగా అయినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈపాఠశాల మాకు ఉన్నత శిఖరాల ఎదుగుదలకు మంచి పునాదులు వేశాయని విద్యార్థులు మీరుకూడ మంచిలక్ష్యంగా పట్టుదలతో చదవాలని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. చంద్రయాన్3 విజయవంతానికి కష్టపడిన, రాకెట్ 38రోజుల కృషి ప్రయాణాన్ని విద్యార్థులకు చక్కగా వివరించి శాస్త్రసాంకేతిక రంగంపై అవగాహన కల్పించారు. ఒకశాస్త్రవేత్తగా ఎదిగితే దేశం, సమాజంలో ఎంతో గౌరవం లభిస్తుందని, నాలాగానే మీరు శాస్త్రవేత్తలుగా అయి చంద్రమండంల మీదికి వెళ్ళాలని దీవించారు. ఈకార్యక్రమంలో గంజి ఈశ్వరలింగం, ఎడ్ల అప్పయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుడి రాంప్రసాద్, ప్రదానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ కోలకుమార్‌గౌడ్, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు చింతనిప్పు రమేష్, రమణ, రాము, పద్మావతి, కవిత, సరోజిని, ఫయాజ్, విద్యార్థులు, తదితరులున్నారు.



# ప్రణాళికబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..




వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలు, తెలంగాణకు హరితహారం, ఆసరా ఫించన్, గొర్రెల పంపిణీ, బిసి, మైనారిటీలకు లక్ష ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, ఇంటి పట్టాల పంపిణీ, జీవో 59, కారుణ్య నియామకాలు, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై సిఎస్‌కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో సమీక్షిస్తూ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఆసరా ఫించన్ బదిలీ మూడు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. గొర్రెల పంపిణీ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. దళిత బంధు రెండవ విడత లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, డిఎఫ్ఓ శివయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 287 ఫిర్యాదులు

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 287 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 287 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 287 దరఖాస్తులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 31, తహసిల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 17, తహసిల్దార్ కొత్తపల్లి కార్యాలయానికి 15, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 13 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 211 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరు శాతాన్ని పెంచాలని, జిల్లాలోని అన్ని కళాశాల్లో 18 సంవత్సరాలు పైబడిన వారందరిని ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు. అదేవిధంగా కుటుంబంలో అర్హులైన వారు ప్రతి ఒక్కరు కూడా ఓటర్లుగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ కు గురైన వ్యక్తికి తీవ్ర గాయాలు

**- అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల తిరుపతి ( 42) అనే వ్యక్తి సోమవారం ఉదయం విద్యుత్ షాక్ కు గురైనట్లు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన వేల్పుల తిరుపతి ఎప్పటిలాగే పొలానికి నీరు పెట్టడానికి కరెంటు బావి దగ్గరికి వెళ్లగా కరెంటు బోర్డు నుండి ఒక ఇనుప తీగకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చి ఏర్పడకుండా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆ వైరును వేయగా అది గమనించకుండా తిరుపతి మోటార్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ షాక్ తగిలి అపస్మారక స్థితిలోకి వెళ్ళగా వెంటనే స్థానికులు జమ్మికుంట పట్టణంలోని ఒక ప్రైవేటు హస్పటల్ కు తరలించి చికిత్స అందిస్తున్నారు. హస్పటల్ వద్ద బాధితుడు తిరుపతి కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టిస్తున్నాయి. సప్తగిరి హస్పటల్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం ఇప్పుడే ఏమి చెప్పలేమని నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ విషయం పై బాధితుడు తిరుపతి భార్య వేల్పుల కోమల జమ్మికుంట పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాకు మా గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై అనుమానం ఉందని వారిని విచారించి న్యాయం చేయాలని దరఖాస్తు ఇచ్చినట్లు పట్టణ సిఐ బి. రమేష్ తెలిపారు.వేల్పుల తిరుపతికి కరెంటు షాక్ తగలడం పై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులతో తనకు ప్రాణ భయం ఉన్నట్లు నన్ను ఎప్పుడైనా వారు చంపవచ్చునని ఆదివారం సాయంత్రం కూడా తన సన్నిహితుల వద్ద తిరుపతి వాపోయినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలుపుతున్నారు. ఈ విషయంపై పోలీసులు పూర్తిగా దృష్టి సారించి కేసును చేదించాలని వారు కోరుకున్నారు. తిరుపతికి వ్యక్తిగతంగా ఎవరితో తగాదాలు లేవని అందరితో కలిసిమెలసి ఉండే మంచి కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా గ్రామంలో గుర్తింపు ఉన్నది కావాలని కొంత మంది తిరుపతిని హత్య చేయడానికి ఈ పన్నాగం పన్నినట్లు కరెంటు వైర్లు అమర్చిన తీరు తెలుస్తుంది. తిరుపతి అదృష్టం బాగుండి బ్రతికి బయటపడాలని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కోరుకుంటున్నారు.

# బోల్తాపడ్డ ఇసుకలారీ...వ్యవసాయ కూలీలకు తప్పిన పెను ప్రమాదం

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 28 :**

మండలంలోని పచ్చునూర్ గ్రామంలో ఇసుక లారీ బోల్తాపడిన సంఘటనలో డ్రైవర్‌కు గాయాలు కాగా, వ్యవసాయ మహిళ కూలీలకు పెను ప్రమాదం తప్పిందని సోమవారం స్థానికులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి, చల్లూరు గ్రామాల మానేరు వాగులో నుండి రోజు వందల ఇసుక లారీలు పచ్చునూర్ గ్రామంలో నుండి మానకొండూర్ వైపుగా వెళ్తున్నాయని తెలిపారు. మల్లారెడ్డిపల్లి నుండి మానకొండూర్ వైపుగా పచ్చునూర్ గ్రామంలోని ప్రధాన రహదారిపై ఇసుక లారీ వెళ్తుండగా లారీ అదుపుతప్పి రహదారిపై ఉన్న కల్వర్ట్‌ను ఢీకోని అతి వేగంతో దూసుకెల్లి పక్కనే ఉన్న ముత్తూనూరు కొమురయ్య రైతు పొలంలో ఇసుక లారీ బోల్తాపడింది. లారీ బోల్తా పడిన సమయంలో మహిళ కూలీలు కలుపు తీస్తున్నారు. వారికి కొంతదూరంలోనే ఇసుక లారీ బోల్తాపడడంతో మహిళ కూలీలకు పెను ప్రమాదం తప్పిందన్నారు. రైతు కొమురయ్య వరి పంట పొలంలో ఇసుక లారీ బోల్తా పడడంతో పంట నష్టం జరిగినట్లు తెలిపారు. పెను ప్రమాధం తప్పడంతో దీంతో కూలీలు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఇసుక లారీలు అతివేగంతో వెళ్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు



ఆరోపిస్తు న్నారు. ఇసుక లారీ బోల్లాపడిన సంఘటనలో గాయాలైన డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించారు. ఇసుక వాహనాల అతివేగాన్ని అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు అధికారులు కోరారు.

# అనారోగ్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడి మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన గోపగోని కుమారస్వామి గత కొద్ది రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతూ నిమ్స్ అసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రోజున చనిపోయినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారస్వామి మరణవార్త తెలుసుకున్న జడ్పీటీసీ గీకురు రవీందర్, రైసస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్యలు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపి మృతుడి పార్థివ దేహంపై పుష్ప గుచ్చం ఉంచి నివాళీ అర్పించారు. తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో కుమారస్వామి అందించిన సేవలు మరవలేనివని, పార్టీ కోసం అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పరకాల కొండయ్య, గ్రామశాఖ అధ్యక్షులు బిల్లా వెంకట్‌రెడ్డి, నాయకులు బుర్ర తిరుపతి, గడ్డం అనిల్ కుమార్, మైలారపు చంద్రయ్య, గోపగోని తిరుపతి, జున్నూరి అయిలయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి బోయిని పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వేడుకలు

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో పలు కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేని సునీల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి పరిషత్ దేశవ్యాప్తంగా రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. "నేను నీకు రక్ష –నీవు నాకు రక్ష, మనందరం దేశానికి రక్ష" అనే నినాదంతో ప్రతి సంవత్సరం రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, సంజీవ్, మహదేవ్, వినయ్ రాఘవేంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడు కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త, ఆగస్టు 28 :**

మానకొండూర్ పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామానికిచెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నీరటి సంపత్ ఇటీవల మృతిచెందగా, సోమవారం డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మండల అధ్యక్షుడు రవీంద్రచారీ, మాజీ సర్పంచ్ రాజయ్య, మండల నాయకులు పంద్రాల కనక రాజేశం, కనకం కుమార్, బాకారపు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పైలెట్ క్వారీలటో ప్రమాదం

**- డోజర్ ప్రమాదంలో ప్రైవేట్ డ్రిల్ ఆపరేటర్ మృతి**

**- కప్పి పుచ్చేందుకు ప్రయత్నం చేశారంటూ ఆరోపణలు**

**- కార్మికు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.





సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ఫేస్ 1 పైలెట్ క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో డోజర్ ప్రమాదంలో ప్రైవేట్ డ్రిల్ ఆపరేటర్ గంగా ప్రసాద్ (24) అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే మృతదేహాన్ని అధికారులు మట్టిలో కప్పి మాయం చేసే ప్రయత్నం చేశారంటూ పలువురు ఆరోపణలు చేశారు. ఈ విషయాన్ని గమనించిన తోటి కార్మికులు మృతదేహాన్ని బయటకు తీయడంతో విషయం బయటకు వచ్చిందని తెలిపారు. మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ప్రమాద స్థలానికి ఎవరిని పోకుండా కూడా అడ్డుకున్నారంటూ నాయకులు, కార్మికులు ఆరోపణలు చేశారు. మృతుడి చెయ్యి ప్రమాద స్థలంలోనే ఉండటం, ప్రమాదం గమనించిన ముగ్గురు కార్మికులను రూంలో వేసి బంధించారని, గోదావరిఖనిలో ప్రభుత్వ ఆసుపత్రికి ఉండగా, పెద్దపల్లికి తరలించడంలో అంతర్యం ఏమిటంటూ నాయకులు, కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రమాదంపై సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు బండారి శ్యాం సుందర్, చెన్నూరి రమేష్‌లు స్పందిస్తూ రక్షణ చర్యలు విస్మరించి ప్రాణాలను బలిగొన్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులతో పని చేయించాల్సిన చోట కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పని చేయించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిన, కార్మికుడు మృతి చెందాడని ఆరోపించారు. ప్రమాదానికి కారణమైన సింగేరణి యాజమాన్యంపై, ఆర్‌విఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**కోరుట్ల (మేడిపల్లి) ప్రభాతవార్త**

మహిళా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర యంలో లయన్ మంచాల జగన్ సహాయ సహకారాలతో రేకుర్తి కంటి ఆస ్పత్రి చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు లయన్ కొండ వేణుమూర్తి, చిదుర సురేష్‌ల సహకారంతో రేకుర్తి వైద్యులచే మారుమూల గ్రామా లైన ఈదుల లింగంపేట్, భీమారం మండలంలోని ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో 75మందికి కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో ఆపరేషన్‌కు అవసరమైన 35 మందిని గుర్తించి సర్జరీ కొరకు కరీంనగర్ రేకుర్తి ఆస్పత్రి స్వంత ఖర్చులతో బస్సు ఏర్పాటు చేసి పంపించారు. గ్రామ సర్పంచ్ వంగ వెంకటేశం, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు వన పర్తి రమ్య, కుందా రపు ప్రేమ లత, కొండబత్తిని రాధిక, జగన్, ఎంపీటీసీ దొంతి శ్రీనివాస్, పుష్ప లత, ఉప సర్పంచ్ గంగారెడ్డి, రాజేష్, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార యదర్శి, కోశాధికారులు వన పర్తి చంద్రమోహన్, మహేందర్, కృష్ణ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE XVIII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD**

**O.S No. 1761 OF 2019**

**Between:**

**ICICI Bank LIMITED**
**...Plaintiff**

**AND**

**Shankar Krupa Transport**
**...Defendant**

**To**

**D3. Penchala Susheela, Partner/Co Applicant of Shankar Krupa Transport, Age Major,Occ: Buisiness, H.No 1-107/4, Asif Nagar, Karimnagar. ...Defendant**

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **04-09-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

**//BY ORDER OF THE COURT//**

**B. PRAVEEN KUMAR**
**Advocate**

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని స్థానిక అష్టలక్ష్మీ ఆలయం నుండి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తామని హామి ఇస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల ప్రజల సమస్యలను తెలుకోవడంతో పాటూ వాటిని పరిష్కరించాడానికి వీలుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలన నడుస్తోందని, వారి పాలనకు త్వరలోనే స్వస్తి చెప్తామన్నారు. కేసీఆర్ మొదలు పెట్టి దళితబంధు కార్యక్రమం వల్ల ఈ రోజు గ్రామాల్లో దళిత కుటుంబాల మధ్య చిచ్చురేగిందన్నారు. నియోజకవర్గంలో దళిత బంధు కోసం గొడవలు అవుతున్నాయని, కాంగ్రెస్ పార్టీ అంటే దళితులకు, పేద ప్రజలకు అండగా ఉండే పార్టీయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 5వందలకే సిలేండర్, ఇంట్లో ఇద్దరు ఉంటే రూ. 5వేలు, ఒక్కరు ఉంటే రూ. 4వేల పెన్షన్లు ఇస్తామన్నారు. నిరుద్యోగ యువకులు అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మాజీ మంత్రి జువ్వాడి నర్సింగరావు చేసిన అభివృద్ధి ఇప్పటి కనిపిస్తుందని, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు 4వేలకు పైగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకా ఎన్ని ఇండ్లు ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, మహిళ అధ్యక్షురాలు మచ్చ కవిత, మెట్‌పల్లి అధ్యక్షుడు జెట్టి లింగం, మెట్‌పల్లి మండలాధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు గూడ శ్రీకాంత్, నాయకులు శంకర్‌గౌడ్, అమరేందర్, పెరుమాండల సత్యనారాయాన; మహేందర్‌రెడ్డి, నయీం, నర్సయ్య, సత్యనారాయణ, ఖయ్యూం, జలపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి, బాపురెడ్డి, మహిపాల్‌రెడ్డి, రిజ్వాన్, అంజిరెడ్డి, ముజీబ్‌త్, హమీద్, లక్ష్మీనారాయణ, ఇంతియాజ్, రాజు, శ్రీను, భాస్కర్, లక్ష్మణ్, గంగాధర్, నర్సక్క తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

## మహాధర్నాకు తరలిన బీజేపీ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



బీజేపీ, బీజేవైయం మహాధర్నాకు జిల్లా కలెక్టర్ ఆఫీస్‌కు కోరుట్ల బీజేపీ నాయకులు బయలుదేరారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్‌పల్లి సుఖేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ప్రభుత్వ పథకాలు డబుల్ బెడ్ రూంలు, నిరుద్యోగ భృతి, ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వ అన్ని కులాల వారికి లక్ష రూపాయల బంధు వంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యుడు సోరుపాక రమేష్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు, నర్సయ్య, కార్యవర్గ సభ్యుడు సుదవేని మహేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, రాజమురళి, బీజేవైయం అధ్యక్షుడు కలాల సాయిచందు, గుద్దేటి రాజేందర్, సాడిగే మహేష్, రాజేందర్, రాజేష్, గంగాధర్, రంజిత్‌రావు, ప్రకాష్, వెంకటి, రాజశేఖర్, సాయి, నవీన్, సంతు, శ్రీనివాస్, అజయ్, ఆనంద్, వంశీ, లవన్, రమణ, సాయిచందు, మణిలతో పాటూ వంద మంది పాల్గొన్నారు.

## ఘనంగా "ఓనమ్" వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని నవజ్యోతి స్కూల్‌లో "ఓనమ్" వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కేరళ సంప్రదాయ దుస్తువులు ధరించి నృత్యాలు చేస్తూ అందరిని అబ్బురపరిచారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సుకుమార్ మాట్లాడుతూ ఓనం పండుగ ఒక కోతకాల పండగని, కుల, మత, జాతి బేదం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

కోరుట్ల టౌన్ ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంతో పాటూ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించి, సమస్యలను సేకరించడంతో పాటూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ పాలిట మరణ శాసనం లాంటి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రెండవ పీఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి 2023జూలై నుండి వర్తింపజేయాలని, ఆలోగా మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత వెంకట సత్యప్రకాశ్, మండలాధ్యక్షుడు చింత మోహన్‌ప్రసాద్, కార్యదర్శి ఎక్కల్‌దేవి రవి, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనర్సయ్య, నాగరాజు, కృష్ణరాజన్, శ్రీనివాస్, స్వామి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీ హబ్-టీ హబ్ నేతృత్వంలో ఒకరోజు శిక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త





కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో వీ హబ్- టీ హబ్ నేతృత్వంలో కోరుట్ల నియోజకవర్గంలోని డిగ్రీ మహిళా విద్యార్థులకు ఒక రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణతో పాటూ విద్యార్థుల ఆలోచనలు కూడా పరిగణలోకి తీసుకొని, వారికి టీ హబ్- వీ హబ్ నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు రాష్ట్రంలో అత్యధిక ఉద్యోగాలు సాధించడానికి కోరుట్ల నియోజకవర్గ విద్యార్థులు కృషి చేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పెద్ద పెద్ద కంపెనీల్లో మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు అన్నం అనిల్, దారిశెట్టి రాజేష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, రైతు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఐటీ హబ్ నిర్వాహకులు దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## శివసాయి ప్రెస్టేజ్ పార్క్ వెంచర్‌లో కార్డియాలజీ ఆస్పత్రి కొరకు భూమిపూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని కల్లూర్ గ్రామ శివారులోని శివసాయి ప్రెస్టేజ్ పార్క్ వెంచర్‌లో కార్డియాలజీ ఆస్పత్రి, సీబీఎస్ఈ స్కూల్, ఇమ్లా థియేటర్, అతిపెద్ద షాపింగ్ నిర్మాణం కొరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి ఆస్పత్రి నిర్మాణంతో చుట్టుపక్కల సుమారు 60నుండి 70గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. సీబీఎస్సీ స్కూల్ నిర్మాణంతో కోరుట్ల, మెట్‌పల్లి పరిసర గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించవచ్చన్నారు. ఇట్టి వెంచర్‌లో ఇమ్లా థియేటర్‌తో పాటూ అందిరికీ అందుబాటులో అతిపెద్ద షాపింగ్ మాల్స్ నిర్మాణంతో ఇక్కడి ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుందని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో, మంచి క్వాలిటీతో నాణ్యమైన ధరలతో ఇండ్లు నిర్మించి ఇస్తున్న ప్రెస్టేజ్ పార్క్ వెంచర్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ఎంపీటీసీ లత రమేష్, ఉప సర్పంచ్ రాకేష్, వార్డు సభ్యులు గంగాధర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో నిర్వహిస్తున్న షష్టిపూర్తి మహోత్సవంలో భాగంగా ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి మూడవ రోజు పట్టణ పురోహితులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు కొత్త సుధీర్, నాయకులు నీలి కాశీనాథం, పడిగెల శ్రీనివాస్, పవన్, కొత్త రాజు, చక్కరి వెంకటేశ్వర్లు, శ్రీహరి, జలేందర్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలో నూతనంగా తహశీల్దార్ కిషన్ బాధ్య తలు తీసుకోగా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్, జగి త్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కడకుంట్ల గంగాధర్‌లు ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం

**-5 వేల మందికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించినం**

**- జగిత్యాల పట్టణ ప్రజలకు నిత్యం తాగునీరు సరఫరా చేసిన ఘనత కాంగ్రెస్‌దే**

**-కేసీఆర్ పాలనలో నాలుగేళ్లుగా రేషన్‌కార్డు జారీ లేదు**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ,కాంగ్రెస్‌పార్టీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమని మాజీ మంత్రి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులో 50 మంది యువకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు.సోమవారం స్థానిక 2వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన యువకులకు,అలాగే రాయికల్ మండలం ఇటిక్యాలకు చెందిన యువకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీంధర్‌రావు,ఎంపిటిసి రాధ ఆదిరెడ్డి,గంగాధర్,లావణ్య,శ్రీనివాస్‌యాదవ్,లక్ష్మ ణ్‌సాగర్‌రాజుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు కాంగ్రెస్‌పార్టీలో చేరడం సంతో షంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మరింత బలో పేతం చేయదానికి నామం మహేష్ తన స్నేహితులతో కలిసి కాంగ్రెస్‌లో చేరడం అభినందించదగ్గ విషయమ న్నారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన యువకులకు అండగా నిలుస్తా నని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసా నిచ్చారు.జగిత్యాల పట్టణంలో ప్రజలకు నిత్యం తాగునీరు సరఫరా చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం విద్యార్థులు,నిరుద్యోగ యువత రాజకీయాలక తీతంగా అందరూ ఉద్యమించాలని గుర్తు చేశారు.రాష్ట్రం ఏర్పాటుతో అందరికీ సమానమైన విద్య అందుతుందని,నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు మెరుగైతాయని భావిస్తే కెసిఆర్ నిరాశే మిగిల్చారని దుయ్యబట్టారు.అన్ని సంక్షేమ పథకాలకు ఆధారమైన రేషన్‌కార్డును నాలుగేళ్లుగా జారీ చేయకపోవడంతో అర్హులకు గృహలక్ష్మి, దళిత బంధు,బిసిబంధు వంటి సంక్షేమ పథకాలు అందడం లేదని జీవన్‌రెడ్డి విమర్శించారు.ఉమ్మడి రాష్ట్రంలో రేషన్‌కార్డులు నిరంతరం జారీ చేశామని అన్నారు.అర్హత ప్రాతిపదికన అన్ని రాజకీయాలకు అతీతంగా అందరికీ ఇళ్లు మంజూరు చేశామని అన్నారు.జగిత్యాలలో ఐదువేల మంది నిరుపేదలకు స్థలం సేకరించి ఇళ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు.కాంగ్రెస్‌పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500లకే సిలిండర్ అందించడమే కాకుండా తొమ్మిది రకాల సరుకులను రేషన్‌షాపుల ద్వారా అందజేస్తామన్నారు.పదిహేనేళ్ల క్రితమే ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చినామని గుర్తుచేశారు.నాలుగు దశాబ్దాలుగా ఎన్నో ఒడిదుడులు ఎదుర్కొంటూ ఎన్నికల్లో ఓడినా,గెలిచినా ప్రజల్లో ఉంటూ ప్రజా జీవితానికి అంకితమైపోయానని వివరించారు. ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల తరపున ప్రశ్నించేవారు కావాలని 42 శాసనసభ స్థానాల నుండి పట్టభద్రులు రాజకీయాలకు అతీతంగా తనను ఎమ్మెల్సీగా గెలిపించారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరినాగభూషణం,బండ శంకర్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి,చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్లు పుప్పాల అశోక్,దయాల శంకర్,పుప్పాల వినయ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,లైసెట్టి విజయ్,కరుణాకర్,మంగలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ రద్దు చేయాలి

**ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



వైద్య,ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు,ఔట్ సోర్సిం గ్‌లో ఎఎన్ఎం లుగా 16 ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తు న్నామని మమ్మల్ని రెగ్యు లరైజ్ చేసి ఆదుకోవాలని ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ ముఖ్య మంత్రి కెసిఆర్‌ను కోరారు.జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట జిల్లాలోని సెకెండ్ ఎఎన్ఎం లలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటియుసి అను బంధ తెలంగాణ ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాండ్ల మధురిమ నాయ కత్వంలో జరుగుతున్న సమ్మె సోమవారం 13వ రోజుకు చేరుకోగా ఎఎన్ఎంలు అంబేద్కర్ చౌరస్తాలో మానవ హారంగా ఏర్పడి నోటిఫికేషన్ వద్దు.... రెగ్యులరైజ్ ముద్దు అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.దీంతో అంబేద్కర్ చౌరస్తాలో నాలుగు వైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది.జగిత్యాల టౌన్ ఎస్‌ఐ వేణుగోపాల్‌రావు మహిళా సిబ్బందితో సంఘటన స్థలానికి చేరు కొని ఎఎన్ఎం నేతలతో మాట్లాడి ట్రాఫిక్ క్లియర్ చేశారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై వైద్య సేవలు అందిస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయకుండా ఇతర డిపార్ట్మెంట్‌లో పనిచేసిన వారిని చేసి మమ్మల్ని పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మేము రోడ్డెక్కే పరిస్థితికి ముఖ్యమంత్రి కెసిఆర్ కారణమంటూ దుయ్య బట్టారు.ఈ కార్యక్రమంలో నీరజ,పద్మ, ఎలిజబేత్,ఊర్మిల, శిరీష, మేరీ,శారద,శిరీష,సుప్రియ,జయప్రద,ప్రశాంతి,రా జమణి,జమున,స్వరూప,చిలుకమ్మ,సుజాత,గణి త,సరోజ,పుష్ప,సౌజన్య,రమాదేవి,జ్యోతి,రజిత, విజయలక్ష్మి,రాధ,శైలజ,సునీత,అహల్య,లక్ష్మికాం త,సుగుణ,మహేశ్వరి,షాలిమున్నీసా,సుమలత,త దితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-తహశీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి, ప్రభాతవార్త.



18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల సంఘం 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు కల్పించాలనే ఉద్దేశ్యంతో అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 26, 27వ తేదీన దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, మళ్లీ సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఏ ఒక్కరూ కూడా ఓటు హక్కు లేకుండా ఉండరాదన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామ శివారులో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గ్రామ స్తుల, పోలీసుల కథనం ప్రకారం నిజా మాబాద్ గ్రామం కు చెందిన మిరియాల మహేష్ అనే యువకుడు బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో లింగంపేట గ్రామ శివారులోని రైస్ మిల్లు సమీపంలో గల మూలమలుపు వద్ద అదుపు తప్పి కింద పడ్డాడు. కాగా యువకుడు మద్యం మత్తులో ఉన్నట్లు తెలిపారు. బాధితున్ని చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## జగిత్యాల వార్త



# తపోవన్ హైస్కూల్లో ముందస్తు రక్షాబంధన్ ఉత్సవాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



రక్షాబంధన్ ఉత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం బైపాస్‌రోడ్డులోని తపోవన్ హైస్కూల్‌లో ముందస్తుగా రక్షాబంధన్ ఉత్సవం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులందరికీ రాఖీలు కట్టించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ మండలోజు రాజేంద్ర ప్రసాద్ రాఖీ పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.భారతీయులందరూ సహోదరులని రోజు ఉదయం చేసే ప్రతిజ్ఞలో ఉంటుందని అదేవిధంగా అందరం మనం కలిసి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్,ప్రిన్సిపల్ శ్వేత,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓనం పండుగ వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ అయిన ఓనం పండుగ వేడుకలు ముందస్తుగా సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్‌రావు మాట్లాడుతూ ఓనం ఆధునిక కాలంలో కూడా ఇంకా జరుపుకునే ఒక ప్రాచీన పండుగ.ఓనం దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ.ఇది మలయాళి కాలగణనములో మొదటి నెల అయిన చింగంలో (ఆగస్టు–సెప్టెంబర్) వస్తుంది.ఈ పండుగ మహాబలి ఆ ప్రాంతమునకు తిరిగి రావటాన్ని సూచిస్తుంది.శ్రవణా నక్షత్రమును మలయాళమున తిరువోణము అంటారు.ఈ పండుగ పది రోజుల పాటు కొనసాగుతుంది.ఇది కేరళ యొక్క ఆచారములు,సంప్రదాయాలు వంటి అనేక అంశములతో ముడిపడి ఉంది అని అన్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా కేరళ ఉపాధ్యాయుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యల హరి చరణ్‌రావు,శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత,కేరళ ఉపాధ్యాయులు మోలీ బిజూ,రాజేష్, అనురాజ్,మొబిన్ జోసెఫ్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గుడి పునర్నిర్మాణంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకురాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని చౌరస్తాలో అక్కడి ప్రజల ఆహ్వానం మేరకు శ్రీ కృష్ణార్జున గుడి పునర్నిర్మాణంలో కాంగ్రెస్ నాయకురాలు మనాలీ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ పాలనలోనే తెలంగాణ లోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం,నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇట్లు ఇవ్వాలని నిరసిస్తూ టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు ఎమ్మార్వో ఆఫీస్‌ని ముట్టడించారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున మహిళలతో కాంగ్రెస్ నాయకులతో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలోకి పోలీసులు అనుమతించకపోవడంతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులకు కాంగ్రెస్ నాయకులకు స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. అనంతరం లబ్ధిదారుతో కలిసి తహీసీల్దార్ జాహేద్ పాషాకు 3,000 ల డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తులతో వినతి పత్రం అందజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడు స్తున్న మండలంలో ఏ ఒక్క నిరుపేద కు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చిన దాఖలాలు లేవని వారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి నిరుపేదనికి ఇందిరమ్మ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు చేస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న నియోజ కవర్గంలో ఏ ఒక్క నిరుపేదనికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల వచ్చిందంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత బంధు,బీసీ బందు అదేవిధంగా గృహలక్ష్మి పథకాలు మంజూరు చేయిస్తామని మాయ మాటలు చెప్పి గులాబీ కండువలు కప్పుతున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళ లకు 500 కు గ్యాస్,ఆర్టీసీ బస్సుల ఉచిత ప్రయాణం,18 సంవత్సరాల నిండిన



చదువుకున్న యువతులకు స్కూటీ అందజే స్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అమలవు తాయని రాబోవు ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాయమల్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజయ్యా, మాజీ ఎంపిపి గోపగోని సారయ్యాగౌడ్, మాజీ మత్స్యశాఖ చైర్మన్ చేతి ధర్మయ్యా,మండల పార్టీ అధ్యక్షులు మునీర్,సర్పంచ్ ఓరుగంటి కొమురయ్యా, ఎంపిటిసి రావి సదానందం, నాయకులు అల్లం దేవేందర్,గోలి సుధాకర్,సబ్బని రాజమల్లు, బంగారు రమేష్,రణవేన శ్రీనివాస్, క్రాంతి,శివరామకృష్ణ,పులి ఇంద్రక రణ్‌రెడ్డి,మెడి అశోక్,ముస్క మధుకర్,గోనే దేవేందర్,ఆవుల సాయి కృష్ణ,మేడిద తిరుపతి,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ విప్ పాడిని కలిసిన ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు

వీణవంక, ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, పాడి కౌశిక్ రెడ్డిని సోమవారం హైదరాబాద్ లోని తన నివాసంలో వీణవంక మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, లస్మక్కపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మర్రి సంపత్, బిఆర్ఎస్ మండల యువ నాయకులు కొండాల్ రెడ్డి, చరణ్ లు మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం వీణవంక నుండి ఇల్లందకుంట వరకు పాదయాత్ర సందర్భంగా రాముల వారి ఆలయం నుండి తెచ్చిన ప్రసాదాన్ని విప్‌కు అందజేశారు.

## విద్యార్థులకు గొడుగుల పంపిణీ

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వెంకటస్వామి ఫౌండేషన్ తరుపున సోమవారం గొడుగుల పంపిణీ చేపట్టారు. వివేక్ యువసేన అధ్యక్షుడు కొట్టపర్తి నరేష్ ఆధ్వర్యంలో ఈ గొడుగుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్ హాజరయ్యారు. వెంకటస్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, పాఠశాలలో బెంచీల పంపిణీ కూడా చేయడం జరిగిందని, పాలకుర్తి మండలంలో అనేక పాఠశాలలకు బెంచీలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు గాండ్ల నరేష్, చెలకలపల్లి లింగమూర్తి, నరేష్, సాగర్, అనిల్, రాజు, శేఖర్ తదితరులున్నారు.

# పెద్దపల్లి బిఆర్ఎస్ టికెట్ బొద్దుల లక్ష్మణ్‌కు కేటాయించాలి

**- దాసరి మనోహర్‌రెడ్డికి పద్మశాలీలు ఓట్లు వేసేదే లేదు**

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి ఎమ్మెల్యే బిఆర్ఎస్ టికెట్ బిసి నాయకుడు,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షుడు, కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎలిగేడు మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో పద్మశాలి మండల సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ,పద్మశాలి సంఘం జిల్ల జాయింట్ సెక్రటరీ బూర్ల సత్యనా రాయణ,పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మామిడాల రమేష్,గ్రామశాఖ అధ్యక్షుడు బూర్ల వెంకటసత్యం,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గ యాదగిరి మాట్లాడుతూ



పెద్దపల్లి నియోజకవర్గంలో పద్మశాలి కులస్థుల ఓట్లు దాదాపు 40 వేల పైచిలుకు వరకు ఓట్లు ఉన్నాయని,అయినప్పటికీ కూడా పద్మశాలి కులస్థులకు టికెట్ కేటాయిం చకుండా మళ్లీ దాసరికే కేటాయించడం,సర్వేలన్నీ దాసరికి వ్యతిరేకంగా ఉన్నప్పటికీ టికెట్ ఇవ్వడం ఏమిటని అన్నారు. కెసిఆర్ సేవాదళం పేరిట నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలను బొద్దుల లక్ష్మణ్ తన అనుచరులతో చేయిస్తూ పార్టీ అభివృద్ధికి ఎంతో దోహదపడ్డారని, ఎంతోమంది బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆపదలో ఆదుకు న్నాడని అన్నారు. రానున్న ఎన్నికలలో దాసరి మనోహర్‌రెడ్డికి పద్మ శాలిల ఓట్లు వేసే ప్రసక్తే లేదని తీర్మానం చేశారు. బొద్దుల లక్ష్మణ్‌కు టికెట్ కేటాయిస్తే బిసిలు అందరం ఎకతాటిపైకి వచ్చి గెలిపించుకుం టామని,లేదంటే తమ సత్తా ఏమిటో చూపిస్తా మన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి బీసీలకు అందులోనూ పద్మశాలీలకు చేసింది ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బింగి రాజు,వెంగలదాస్ భాస్కర్,కట్ల సత్యం,బొద్దుల వెంకన్న, సాయినాథ్,వెంగలదాస్ రాజమౌళి,కట్ల ప్రకాష్, పర్శ శ్రీనివాస్, మల్లేశం, కుమారస్వామి ,దూడెం వీరేశం, సత్య నారాయణ,కట్ల రవి,ప్రభాకర్, రాజమల్లయ్యా, మల్లేష్,కనుకయ్యా, రమేష్, పెంటయ్యా, రాజేశం,కట్ల శంకరయ్యా, రవీందర్,పద్మశాలి మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత పట్టాలు ఇవ్వాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని నిరుపేదలకు ఉచితంగా పట్టాలు ఇవ్వాలని జిడినగర్ సర్పంచ్ సూర సమ్మయ్య సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా మండలంలో చర్చనీయాంశంగా మారింది. జీవో నెంబర్ 58, 59ని అనుసరించి, మండలంలోని చాలా గ్రామాల్లో అనేక మంది నిరుపేదలు కేశోరాం కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులు ఇండ్ల స్థలాల కోసం అర్జిలు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం పట్టాలు ఇవ్వకపోగా, వారిని డబ్బులు కట్టాలంటూ పలువురికి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఆయన సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు బాధితులందరితో కలిసి ధర్నా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి అనేక మంది బాధితులు ఈ ధర్నాకు తరలివెళ్లారు. ప్రభుత్వం చూపిస్తున్న ద్వంద్వ వైఖరిని నిరసిస్తూ సమ్మయ్య చేపట్టిన ఉచిత ఇండ్ల పట్టాల ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం మండలంలో అనేక వర్గాల నుంచి మద్దతు లభిస్తుంది. సమ్మయ్య తమ పక్షాన ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల బాధితుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

## ఈవీఎం యంత్రాలు,వివి ప్యాట్ల వినియోగంపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



అర్హులు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండి రానున్న ఎన్నికలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు.సోమవారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వాసవి డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను, ఓటర్ నమోదు,ఓటుహక్కు సద్వినియోగంపై,ఈవీఎం యంత్రాలు,వివి ప్యాట్ల వినియోగం అవగాహన కల్పించారు. ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా చేపట్టామని, అర్హులందరికి ఓటు హక్కు కల్పించుటకు సహకరించి పక్కా ఓటరు జాబితా రూపకల్పనకు గాను తోడ్పడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ,అక్టోబర్ 1.2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారందరూ తప్పనిసరిగా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని,అర్హులు అందరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకొని ఉండాలని తెలుపుతూ,ఓటు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాహెద్ పాష,ప్రిన్సిపల్,రాజ్ కుమార్ లెక్చరర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా మహ్మద్ హమీద్‌ను నియ మించడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు సోమ వారం సాయం త్రం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి సంబ రాలు జరుపుకున్నారు.



ప్రధాన రహదారి గుండా ర్యాలీగా తరలివెళ్లి అమరవీరుల స్థూపం ఎదుట బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు, కాంగ్రెస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. ఇప్పటీ వరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా హమీద్ కొనసాగగా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తిరిగి హమీద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారిచేశారు. రెండవ సారి అధ్యక్షులుగా నియమాకం కావడంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, ఓరుగంటి నర్సింలు , లచ్చయ్యా, గుడికాడి కుమార్, చేరాల పవన్‌గౌడ్, జంగం రాజు, అన్వర్, హమీద్, సోను, అమీర్, అప్సర్, ఖలీల్‌లుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# బీసీ బంధు లో గీత కార్మికులను చేర్చాలి

## ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేసిన గౌడ సంఘం

రామగిరి-ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం బీసీ కులాలకు చేతి వృత్తుల మీద ఆధారపడిన కులాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేసే పథకాన్ని ప్రవేశ పెట్టారు.ఈ కులవృత్తి పై ఆధారపడిన కులాల జాబితాలో తెలంగాణ లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా అత్యంత ప్రమాదకరమైన కల్లు గీసే గీత వృత్తిని కుల వృత్తిగా చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు గౌడ కుటుంబాలు అని అట్లాంటి గౌడ కులాన్ని బీసీ కులవృత్తుల ఆర్థికసాయం పథకం వర్తించే జాబితాలో చేర్చక పోవడం ఈ కేసీఆర్ ప్రభుత్వం గౌడ్ ల మీద చూపిస్తున్న సవతితల్లి ప్రేమకు నిదర్శనమని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు జాగిరి అంజి గౌడ్,జిల్లా అద్యక్షులు పల్లెర్ల శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం నేత ఏగోళపు సదయ్య గౌడ్ ఆరోపించారు.పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం మండల అద్యక్షులు మల్యాల మోహన్ గౌడ్ అద్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన ర్యాలి కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.సెంటినరి కాలనీలోని తెలంగాణ చౌరస్తా నుండి పన్నూర్ ఎక్స్ రోడ్ మీదుగా నిరసన ర్యాలి తో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎమ్మార్వో రాంచెందర్ రావు కు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ వస్తే తమ బతుకులు బాగుపడతాయని తెలంగాణ ఉద్యమంలో గౌడన్నలమంతా పెద్ద ఎత్తున ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించామని తీరా రాష్ట్రం వచ్చి ఇన్నేళ్ళవుతున్న గౌడన్నల జీవన ప్రమాణాలు ఏమాత్రం మారక పోగా వివక్షకు గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.గత 60 ఏళ్ళుగా ప్రభుత్వాలకు కులవృత్తి ద్వారా ప్రత్యక్షంగా పన్నులు చెల్లిస్తు ప్రభుత్వాన్ని పోషించే ఏకైక సమాజం గౌడ సమాజమేనని,అలాంటి గౌడ వర్గానికి పక్షపాతంతో ప్రభుత్వం నుండి నిరాదరణకు గురి కావడం అన్యాయమన్నారు.ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరచి గౌడలను బీసీ బందు పథకంలో చేర్చాలని లేదంటే గౌడ సమాజం నుండి ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.రాబోయె రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జి వేగోళపు శంకర్,రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ అంజిబాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వి.రాజయ్య, ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాస్,డివిజన్ అద్యక్షులు రంగు సత్తయ్య,జిల్లా మహిళా అద్యక్షురాలు బి. నాగమణి,మహిళా మండల అద్యక్షురాలు గాజుల రాజేశ్వరి,కోరుకొప్పుల తులసీరాం, నగునూరి నర్సయ్య,బొల్లంపెల్లి మల్యయ్య,బుర్ర రవిందర్ మరియు వివిధ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేత

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామంలో గొంతు సత్తయ్య అనే వ్యక్తి అకాల మరణం చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయల నిత్యవసర సరుకులు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరి కాలని ఆద్వర్యంలో అందజేయడం జరిగింది.అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సర్పంచ్ గంట పద్మ వెంకట రమణారెడ్డి 5000,దొంతుల సురేష్2500,గుండా సుధాకర్ 2500 ఆర్థికసాయం చేయగా మొత్తం పదివేల రూపాయల క్వింటల్ బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరి కాలని అద్యక్షులు మొలుమూరి శ్రీనావాస్,లయన్స్ డైరెక్టర్ అబ్బు కేశవ రెడ్డి,టీవి సురేష్ బాబు,దొడ్ల శ్రీనివాస్,సత్యనారాయణ,తీగల శ్రీధర్,కొట్టే స్వామి,బూస బాపన్న,మహేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన అడిచెర్ల సంపత్ ఇటీవల మృతి చెందగా సోమవారం తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బల్మూరి వెంకట్ 50 కేజీల బియ్యం పంపించగా అదే గ్రామానికి చెందిన తమ నాయకులైన తిరుమలేష్, ఎడ్ల రవీందర్ రెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి, అపరాధ శ్రీధర్ లు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.

## సమగ్ర శిక్షణలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సమగ్ర శిక్షణలో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయిలని రెగ్యులర్ చేయాలని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్ల అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు.సోమవారం నిర్వహించిన సమావేశంలో భూపాల్ రెడ్డి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ గురుకులాలో 567,మెప్మా,సెర్ప్ ఉద్యోగులను క్రమద్దీకరించారని గుర్తు చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగ ఉపాధ్యాయిలను మాత్రం పరిగణించడం లేదన్నారు.21వేల ఉద్యోగ ఉపాధ్యాయిలు సమగ్ర శిక్షణ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ ప్రాతిపదికన 15 సంవత్సరాలు పని చేస్తున్నారని అన్నారు. మహిళలు అధికంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే క్రమబద్దికరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమానాథ్ రాష్ట్ర కౌన్సిలర్ వేణుగోపాల్, కృష్ణ చైతన్య, తిరుపతి, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలో దిగబడ్డ లారీ

### - ఇబ్బందులకు గురైన ప్రయాణికులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామం నుండి తనుగుల వైపు వెళ్ళే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. సోమవారం ఉద యం గుంపుల వద్ద లారీ భారీ గుంతలలో దిగబడిపోయి రాకపోకలకు చాలా ఇబ్బంది ఏర్పడింది. దీనికి కారణం ఇసుక లారీల రవాణా కూడా ఈ సమస్యకు కారణమైంది. ఇటు పెద్దపల్లి అటు కరీంనగర్ జిల్లాల పరిధీలోని రోడ్లు ఉండడం మూలంగా ఆర్ అండ్ బి శాఖ సమన్వయం కూడా దీని నిర్మాణం బాధ్యత కీలకం కానుంది. ప్రయాణం చేసే ప్రయాణికులకు వాహనదారులకు పాలకులు అదే విధంగా అధికారులు చొరవ చూపి సమస్యకు పరిష్కారం చూపి ముగింపు పలుకుతారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## నేత్రదానంతో అందత్వ నివారణ

### - మండల వైద్యాధికారి డా. రమాదేవి

చొప్పదండి ప్రభాతవార్త:



నేత్రదానం చేయడం వలన అందత్వాన్ని పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందని మండల వైద్యాధికారి డా. రమాదేవి, కంటివైద్య నిపుణులు జక్కుల జగన్‌మోహన్ అన్నారు. ఈ మేరకు 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బారతదేశంలో 4.5 మిలియన్ జనాబా అందత్వంతో బాదపడుతున్నారని వారిని అ బాదనుండి విముక్తి కల్పించా లంటనే నేత్రదానం చేసేందుకు నేటితరం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒక మనిషి చనిపోయిన తర్వాత 4 గంటలనుండి 6 గంటల లోపు నేత్రాలను సేకరించాలని వాటిని నాలుగు రోజులలోపు అందత్వంతో బాదపడుతున్నవారికి అమరిస్తే కంటిచూపు వస్తుందనిఅన్నారు. అందత్వాన్ని నివారించేందుకు మంచి పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు కూడా ఉత్పన్నం కావని సూచించారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు ఇ. సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇ. కరుణ, ఫిజికల్‌డైరెక్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు సుమలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు అభివృద్ధి నిధులు తీసుకరావడంలో విఫలం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్లకు ఎంపిగా ఉండి అభివృద్ధి కోరకు నిధులు తీసుకరావడంలో విఫలం అయ్యారని బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాటి మనోజ్ అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో మనోజ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్లకు ఎంపిగా బండి సంజయ్ ఎలాంటి అబివృద్ధి చేయడానికి నిధులు తీసుకరాలేదని అరోపించారు.జిల్లా కు వచ్చి బతకాలు కొట్టడం తప్ప అబివృద్ధికి చేస్తాం అని చెప్పడం లేదని అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ పవర్‌లూంకి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.బీజేపి పాలిత ప్రాంతలలో ఉచిత విద్యుత్ ఎందుకు అందించడం లేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజు, అర్జున్, మదు, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ యువకుడిని పరామర్శించిన జడ్పిటిసి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఉగిలే జలేందర్ 21 సంవత్సరాల యువకుడు గడ్డిని కోసయే యంత్రంలో చేతు చిక్కుకోవడంతో అరచేతు పూర్తి స్థాయిలో తెగిపోయి కరీంనగర్ చల్మెడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, సోమవారం చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ జలంధర్‌ను పరామర్శించారు. జలంధర్ తన పాడి పశువుల కోసం గడ్డి కోస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. జలంధర్ చేతు తెగిపోవడంతో వైద్యులు ఆపరేషన్ చేశారు. జడ్పిటిసి వెంట కాంగ్రెస్ నాయకులు రంజిత్, సత్యం ఉన్నారు.

# బుధవారంపేట సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- కలెక్టర్ ను కోరిన రాజాపూర్ సర్పంచ్ పాషం ఓదెలు**

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని బుధవారం పేట,రాజాపూర్ గ్రామపంచాయతీల పరిదిలోని 708 ఎకరాల 16 గుంటలకు గత తొమ్మిది నెలల క్రితమే హైకోర్టు భూసేకరణ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని హైకోర్టు ఆదేశాలను సింగరేణి మరియు ప్రభుత్వం దిక్కరిస్తూ అదే బుధవారం పేట గ్రామపంచాయతీ పరిదిలోని 88 ఎకరాలకు నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ గారికి అందజేయడం జరిగిందని రాజాపూర్ సర్పంచ్ పాషం ఓదెలు తెలిపారు.హైకోర్టు ఆదేశాల ప్రకారం 708 ఎకరాల 16 గుంటలకు కొత్త పాస్‌బుక్కులు మరియు గతంలో నష్టపోయిన రైతుబంధు, రైతుభీమా, ఇచ్చేవరకు సింగరేణి వారు కొత్త నోటిఫికేషన్ ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.708 ఎకరాల 16 గుంటల సమస్యను పరిష్కరించే వరకు 88 ఎకరాలకు నోటిఫికేషన్ ఇస్తే బుధవారం పేట గ్రామ ప్రజలు,రైతులు ఏ పోరాటానికైనా సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు.కాబట్టి సమస్యను త్వరగా



పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని రాజాపూర్ సర్పంచ్ పాషం ఓదెలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నరేష్,సిద్ద శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వకీలుపల్లి గనిని సందర్శించిన టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** వకీలువల్లి గనిని సందర్శించిన టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ సంఘాలు చేసిన తప్పుడు ఒప్పందాల వలన ప్రతీ కార్మికుడు ఎంత నష్టపోతున్నారో వివరించారు. లోపభూయిష్ట ఒప్పందాల వల్ల గత వేజ్‌బోర్డులో అండర్ గ్రౌండ్ అలవెన్సు తగ్గించి, ఇప్పుడు పెంచమనడం చాలా విడ్డూరమని, అలాగే గత వేజ్‌బోర్డు 20శాతం నుంచి 19 శాతంకు తగ్గించడమే కాకుండా ఈ వేజ్‌బోర్డులో 23 నెలల కాలయాపన వలన అలవెన్సులు ప్రతీ కార్మికుడికి సగటున లక్ష75వేల వరకు నష్టపోవడం జరిగిందని అన్నారు. జాతీయ సంఘాలు అలవెన్సులపైన మాట్లాడకుండా బేసిక్‌ను మేము గొప్పగా పెంచమని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, అలాగే గనిలో పని కార్మికుడు పని చేసే స్థలాల వరకు మెటీరియల్ ట్రాన్స్‌ఫోర్ట్ చేసి ఉండాలని అన్నారు. కార్మికులపై పని భారాన్ని తగ్గించాలని అధికారులకు చెప్పడం జరిగిందని తెలిపారున. ఆయన వెంట నాయకులు మల్లికార్జున్, కచ్చకాయల శ్రీనివాస్, ఈ.సత్యనారాయణ, ముత్తయ్య, సత్యనారాయణ, బొడ్డు శ్రీనివాస్, సుధీర్, ఎడ్ల రాజు, అబిడి రాజిరెడ్డి, రవి నాయక్ తదితరులున్నారు.

# ప్రభుత్వం దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**- దివ్యాంగులకు ఉచిత సెల్ ఫోన్స్ పంపిణీ**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దివ్యాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ నుండి టిఎస్ఓ బిఎంఎస్ పథకం ద్వారా దివ్యాంగుల(చెవిటి వారికి)కు మంజూరైన సెల్ ఫోన్‌లను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని, లబ్ధి పొందాలని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న దివ్యాంగులు టీఎస్ ఓబి ఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి మాట్లాడుతూ.. టిఎస్ఓబిఎంఎస్ ద్వారా జిల్లాలో 51 శాతం కంటే ఎక్కువ చెవిటి ఉన్న 5 గురికి సెల్ పోన్‌లను అందించడం జరిగిందని తెలిపారు. ఇందులో ఇంటర్ లేదా డిస్టెన్స్ చదివే 16 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారిని, డిగ్రీ ఆపైన చదువుతున్న 18 నుండి 25



సంవత్సరాల వయస్సు వారు, 16 నుండి 50 సంవత్సరాల పైబడి ఎస్సెస్సి చదివిన వారిని అర్హులుగా గుర్తించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాణిక్‌రావ్‌థాక్రేతో కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు భేటీ

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్‌రావు సోమవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు థాక్రెని మర్యాదపూర్వకంగా కలిసి కరీంనగర్ రాజకీయ పరిణామాలపై సుదీర్ఘమైన చర్చలు నిర్వహించారు. నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని కీలకమైన నిర్ణయాలను, తన వంతు ఆలోచన విధానాలను రోహిత్‌రావు, మాణిక్ రావు థాక్రేకి వివరించడం జరిగింది. అనంతరం రోహిత్‌రావు మాట్లాడుతూ.. మాణిక్ రావు థాక్రెని కలవడం చాలా సంతోషంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ పక్షాన నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ఆయనకు వివరించడం జరిగిందని, పార్టీ బలోపేతానికి కావాల్సిన ముఖ్య అంశాలను చర్చించడం జరిగిందని, అభ్యర్థుల విషయంలో పార్టీ అధిష్టానం పారదర్శకం గానే వ్యవహరిస్తుందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి ప్రనతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు.



# దేశ రక్షణలో భాగస్వాములు కావడం అభినందనీయం

**మొదటి పేజి తురువాయి..**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశ రక్షణ చేయండి అనేది పవిత్ర వృత్తి అని, దేశ రక్షణలో తమ పిల్లలు ఉండాలని కోరుతూ మిమ్మలని శిక్షణకు పంపించిన తల్లిదండ్రులకు నా ప్రణామం అని అన్నారు. చేసే వృత్తి ఏదైనా గౌరవంగా ఉండాలని, ఒప్పుడు రాజకీయాలు అంటే గౌరవం ఉండేది కాదని, నేడు ఆ పరిస్థితి పోయిందని అన్నారు. ఎమ్మెల్యే అంటే ఒక గౌరవం వచ్చిందని, నేటి యువత రాజకీయాల్లోకి ఆహ్వానిస్తున్ననని పిలుపునిచ్చారు. రేపటి తరాల కోసమే నగరాన్ని తీర్చిదిద్దుతున్నామని, భవిష్యత్ అంతా మీదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, ట్రస్మ చైర్మన్ శేఖర్‌రావు, డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు ధర్మగుండంలో పుణ్యాస్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఇరువై వేల మందిపైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

# మంథని నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు రూ.2.68కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల,మల్హార్ మండలాలకు సిడిపి నిధుల ద్వార వివిద అభివృద్ధి పనులకు గాను రూ.2.కోట్ల 68లక్షల 50వేలు మంజూరైనట్లు సోమవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలిపారు. దీనిలో 5 మండలాల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా కొయ్యూర్ నాగులమ్మ దేవాలయం, కొండంపేట, అనా ్స న్‌పల్లి, మల్లారం, ధన్వాడ,దామెరకుంట, బయ్యారం, నస్తూరిపల్లె, రేగులగూడెం, మేడిపల్లి, విలాసాగర్, గుండ్రాత్‌పల్లి, మహాముతా ్తరం, సింగారం, యామన్‌పల్లి,, బొర్లగూడెం, పలుగుల, రాపల్లికోట, సర్వాయిపేట, మోదేడు, లెంకలగడ్డతో కలిపి 22 బస్‌షెల్టర్లకు రూ.66లక్షలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రుద్రారంలో బుడగజంగాల సంఘానికి కమ్యూనిటీహాల్‌కు రూ.5లక్షలు, నాచారం, కాళేశ్వరంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌కు రూ.10లక్షలు, ఇబ్రహీంపల్లిలో ఈద్గా కమ్యూనిటీహాల్‌కు రూ.5లక్షలు, కొత్తపల్లిలో, సూరారంలో, మహాముత్తారంలో అభయాంజనేయస్వామి దేవాలయం కమ్యూనిటీహాల్‌కు రూ. 15లక్షలు, మహాదేవపూర్‌లో ప్రభుత ్వ రిటైర్డు ఉద్యోగుల కమ్యూనిటీహాల్‌కు రూ. 5లక్షలు, నర్సి ంగాపూర్‌లో లక్ష్మిదేవర కమ్యూనిటీ హాల్‌కు రరూ. 5లక్షలు, మహాముత్తారం, యామన్‌పల్లి ముదిరాజ్ సంఘం కమ్యూనిటీహాల్‌కు రూ.5లక్షలు, మహాదేవపూర్‌లో క్రిస్టియన్ బేతెస్తే ప్రార్థన మందిరానికి రూ. 5లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కలెక్టర్‌నుండి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్‌ద్వార వర్ ్డ మంజూరు ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు.

# మట్టి గణపతులతో పర్యావరణ రక్షణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** మట్టి గణపతులు పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని జాతీయ హరితా దళం తెలంగాణ ప్రాంత ప్రాజెక్టు అధికారి బి.విద్యాసాగర్ అన్నారు.జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్‌లో సోమవారం జాతీయ హరిత దళం,కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ప్రతిమల తయారీపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం జలచరజీవులకు కలుషిత నీరు తాగిన ఇతర ప్రాణుల మనుగడకు విఘాతం కల్గిస్తాయని అన్నారు.వినాయక చవితికి అందరూ సహజమైనటువంటి బంక మట్టితో తయారుచేసిన వినాయకుని పూజించాలని వారు కోరారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వినాయకుని మట్టి విగ్రహాలు తయారు చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ బాజోజి శ్రీనివాస్, పాఠశాల ఎన్జీసి ఇంచార్జీ బోయినిపెల్లి ఆనంద్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఎ.రామానుజం, ఉపాధ్యాయులు దేవయ్య, విద్య, పద్మ, మల్లికార్జున్, అనిత, హరిత, శ్రీనివాస్, సురేంధర్, అరుణ, అమల, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఉచిత దంతవైద్య శిబిరం





**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో కరీంనగర్ డెంటిస్ట్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ .. ఆరోగ్యం ద్వారానే ఎన్నో లాభాలు పొందుతామని, ఉత్సాహంగా పనిచేయగలుగుతామని, తద్వారా ఆనందంగా ఉంటామని అన్నారు. దంతవైద్యులు చేసే సేవలు చాలా అమూల్యమైనవని తెలుపుతూ వారు చేసిన సేవలకు, కొనసాగిస్తున్న వైద్య రంగానికి సోమవారం వారిని ఘనంగా సన్మానించడం జరిగిందని వారు చెప్పారు. డాక్టర్ ఎం.జయకృష్ణరావు, డాక్టర్ పి.భాస్కర్‌రెడ్డి, డాక్టర్ అర్పిత జీవన, డాక్టర్ శౌర్య, డాక్టర్ శరత్, డాక్టర్ జవీజిరెడ్డి, డాక్టర్ రాకేష్‌బాబు, డాక్టర్ మహేశ్వర్‌రావు, డాక్టర్ కె.రమయ్య, డాక్టర్ సుస్మితారావ్, డాక్టర్ ప్రతిభ, డాక్టర్ శవివదన శిబిరంలో పాల్గొని వివిధ దంత సమస్యల నుండి బాధపడేవారికి పలు సలహాలిచ్చారు. సూచనలు చేశారు. ఈ శిబిరంలో సుమారు 1900 మందికి పరీక్ష నిర్వహించి వారి పరిస్థితులను చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లను పారదర్శకంగా ఇండ్లులేని పేదలకు కేటాయించాలి

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** పనులు మొదలు పెట్టి ఆరు సంవత్సరాలైన డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు పూర్తి చేస్తలేరని, మంత్రి గంగుల కమలాకర్‌కు పేదలపై ఇంత చిన్న చూపేందుకని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రశ్నించారు. చింతకుంట వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ప్లాట్ల దగ్గర నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం నగరంలో పదిహేను వేల మంది దరఖాస్తు చేసుకుంటే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని, కనీసం ఇప్పటికైనా పూర్తి చేసి కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరసనకు దిగిన వెంటనే పాలకులు పోలీసులను పంపించి నిరసన విరమించకపోతే కేసులు పెడతామని మహిళలను కూడా బెదిరింపులకు గురిచేశారని నరేందర్‌రెడ్డి అన్నారు. మంత్రి గంగుల కమలాకర్‌కు ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా వెంటనే పెండింగ్‌లో ఉన్న 660 డబుల్ బెడ్రూం ప్లాట్లు పూర్తి చేసి లాటరీ పద్ధతిలో పారదర్శకంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్‌కుమార్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, పొరండ్ల రమేష్, షేక్ శేహెన్శ, షబానా మహమ్మద్, బాలబద్రి శంకర్, ముల్కల కవిత, ఎగ్గడి శారద, అన్నే జ్యోతి, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, మహాలక్ష్మి, నెలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి పోటీలలో భగవతి విజేతలు



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** వికాస తరంగిణి వారు పాఠశాల స్థాయిలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకుగాను నిర్వహించిన విభిన్న పోటీలలో భగవతి పాఠశాలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. పోటీలలో భాగంగా గాధా చతుర్ శ్లోకీలో శ్లోక పఠనానికి గాను మూడవ తరగతికి చెందిన ఎన్.సాన్విత మొదటి బహుమతి, నాలుగవ తరగతికి చెందిన జి.శ్రీనిత్య రెండవ బహుమతిని సాధించారు. అదేవిధంగా త్రిదండి విశంతి పోటీలకు గాను ఎనిమిదవ తరగతికి చెందిన కే.మహాలక్ష్మి, తొమ్మిదవ తరగతికి చెందిన జీ.వైష్ణవి, ఎనిమిదవ తరగతికి చెందిన వీ.వర్ణికలు వరుసగా మొదటి, రెండవ, మూడవ స్థానాలలో బహుమతులను గెలుచుకున్నారు. వ్యాసరచన పోటీలలో పదవ తరగతికి చెందిన వీ.ప్రణతి, పీ.సాత్వికలు మొదటి, రెండవ బహుమతులను గెల్చుకున్నారు. ఆర్విన్ ట్రీ విద్యార్థులు కూడా వ్యాసరచన పోటీలలో పాల్గొనగా ఎనిమిదవ తరగతికి చెందిన ఐశ్వర్యే రేఎడ్డి, రిషికలు ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వికాస తరంగణి వారు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు, పాఠశాల కరెస్పాండెంట్ బి.విజయలక్ష్మి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య**

**మానకొండూర్, ప్రభాతవార్త ఆగస్టు 28 :** ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీడీపీ మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎడ్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం మానకొండూర్ మండల టీడీపీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్, దళితులకు మూడెకరాలు, దళితబంధు, బీసీబంధు, ముస్లీలంకు 12శాతం రిజర్వేషన్, కేజీ టు పీజీ విద్య,నిరుద్యోగ భృతి ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్కె.సోహేల్, మల్ల ప్రధాన కార్యదర్శి మహేష్, వెంకటేశం పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో వార్డుల వారిగా పేర్లు ఉండాలని వినతి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఓటరు నమోదుపై చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరుతూ తహశీల్దార్ ఇప్ప నరెందర్‌కు బీజేపీ పార్టీ మండల ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ఓటరు జాబితాలో వార్డుల వారిగా పేర్లు నమోదు చేయాలని, ఓటర్ ఇల్లు ఏ వార్డులో ఉంటే అదే వార్డులో ఓటర్ జాబితాలో పేర్లు ఉండాలని వినతి పత్రంలో కోరినట్లు వారు తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ, యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. వీరి వెంట బీజేపీ మీడియా ఇంచార్జీ బోయిని ప్రశాంత్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఎస్‌విజేసిలో విశ్వ సంస్కృత దినోత్సవం



**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** స్థానిక కరీంనగర్ వావిలాలపల్లిలోని ఎస్‌విఏసి బాలికల కళాశాలలో విశ్వ సంస్కృత వారోత్సవాల సందర్భంగా సంస్కృత దినోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల బాలికలు ఆట పాటలతో అందరిని అలరించారు. కార్యక్రమం సాంతం సంస్కృతంలోనే సాగటం విశేషం. సంస్కృతాచార్యులు ఆలపించిన నవనవత్యంకప్రభా అనే అష్టశతోత్తరశతనామావళి విద్యార్థులలోని సంస్కృత ఆసక్తిని చాటింది. సభకు ముఖ్యవక్తగా విచ్చేసిన ప్రముఖ యోగాచార్యులు, రిటైర్డ్ ఎల్ఐసీ ఆఫీసర్ మంద రవీందర్‌రెడ్డి ప్రసంగిస్తూ 26 అక్షరాల బాష పెదవుల్ని మాత్రమే కదిలిస్తే సంస్కృత బాషలోని ఒక్కొక్క అక్షరం ఒక్కొక్క అవయవాన్ని కదిలించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వగలదని, సంస్కృత వాక్య నిర్మాణ పద్ధతి మాత్రమే చంద్రయాన్ లాటి వ్యోమనౌకలకు అన్ని సందర్భాలలో అర్థం చేసుకోగలిగే విధంగా ఉంటుందని ఉదాహరణలతో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ కాంతాల రాంరెడ్డి విద్యార్థుల సంస్కృత ప్రతిభను ప్రశంసిస్తూ తమ ఆచార్యులు విద్యార్థులకు సంస్కృతంలో మాట్లాడటం నేర్పుతున్నారని, అందుకే 99లు ఎక్కువ మందికి వస్తుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహీపాల్‌రెడ్డి, బాలుర ప్రిన్సిపాల్ వరప్రసాద్, హరికృష్ణ, సంతోష్‌రెడ్డి, ఉపన్యాసకులతోపాటు విద్యార్థి పోషకులు కూడ పాల్గొన్నారు.

## విద్యుత్ పోరాట అమరుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం

**- సిపిఎం, సిపిఐ నాయకుల ప్రతిజ్ఞ**

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు చలో అసెంబ్లీకి పిలుపునివ్వగా ప్రదర్శన జరుగుతున్న సమయంలో నాటి ప్రభుత్వం పాషవికంగా కాల్పులు జరిపించిందని, కాల్పుల్లో ముగ్గురు వీర కిశోరాలు నేలకొరిగారని, వారి పోరాట స్ఫూర్తితో జిల్లాలో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక గీతా భవన్ చౌరస్తాలో సిపిఎం, సిపిఐ పార్టీల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాట అమరవీరుల స్థూపానికి పూలమాలతో ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనంపాటించారు. అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి, సురేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. ఆనాడు కమ్యూనిస్టుల నాయకత్వంలో పెద్ద ఉద్యమాలు చేయబట్టే ఆస్తులు కాపాడబడ్డాయని, ధరలు పెరగకుండా ప్రైవేటుకు సంస్థలను అమ్మకుండా ఆపగలిగామన్నారు. అందుకే ఆనాటి విద్యుట్ పోరాట స్ఫూర్తితో తిరిగి ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, జి.బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఎడ్ల రమేష్, సుంకరి సంపత్, డి.నరేష్, జిల్లా నాయకులు కోనేటి నాగమణి, జి.తిరుపతి నాయక్, రోహిత్ సిపిఐ జిల్లా నాయకులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, బూడిద సదాశివ, పైడిపల్లి రాజు, బి.యుగేందర్, బుచ్చన్న యాదవ్, నలువాల సదానందం, న్యాల పట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# కంటే కూతురినే కనాలి.. అని నిరూపించిన రమ్య

## చెల్పూర్ బిడ్డ ఏపి సివిల్ జడ్జిగా నియామకం

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

సృష్టికి మూలం స్త్రీ, అమ్మలేనిదే.. అవనిలో ఏది లేదని శాస్త్రలు గోచిస్తున్నాయి. కలియుగంలో ఆడపిల్ల పుడితే.. గ్రామాలలో నేటికి చిన్న చూపే.. అలాంటిది మారుమూల గ్రామమైన చెల్పూర్ గడ్డపై పుట్టిన ఆడబిడ్డ చదువులో రాణించి, కంటే కూతురినే కనాలని, తిరగరాసి ఉన్నత విద్యలో రాణించి, ఏపి రాష్ట్ర గడ్డపై సివిల్ జడ్జిగా నియామకం కావడం పట్ల గ్రామ ప్రజలు పండుగ చేసుకుంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మ్యాకం సారయ్య-జ్యోతి దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు. అందులో చిన్న అమ్మాయి రమ్య ఒకటోవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్థానికంగా విద్యనభ్యసించింది. కాకతీయ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బి పట్టా పొంది ఆ తదుపరి ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం పూర్తి చేసింది. తనకు విద్య నేర్పిన గురువుల సలహాలు, సూచనల మేరకు కష్టపడి ఇంటి వద్దనే చదివి



రెండోవ ప్రయత్నంలో 2022వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 31 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తు చేసుకున్న రమ్య 2023 జనవరిలో పరీక్ష రాసింది. దేశ వ్యాప్తంగా నిర్వహించిన జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలలో రమ్య ఉత్తీర్ణత సాధించింది. కొద్ది రోజుల క్రితం ఫలితాలు ప్రకటించిన ప్రభుత్వం రమ్యను రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా నియామకం చేయబోతు న్నది. ఈ సందర్భంగా శ్రావణ మాసం సోమవారం కావడంతో తాను పుట్టి పెరిగిన చెల్పూర్ గ్రామంలోని అతి పురాతన శివాలయంలో ఈశ్వరునికి తల్లిదండ్రులతో కలిసివచ్చి రమ్య ప్రత్యేక రుద్రాభిషేకాలు నిర్వహించింది. ఆలయ పూజరులు బస్మాంగి శంకరయ్య, బస్మాంగి సాత్వికల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామానికి వన్నె తెచ్చిన రమ్యను పూజరులు శంకరయ్య, సాత్మిక్‌లు శాలువాతో కప్పి రమ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇలా స్పందించారు. చిన్ననాటి నుండి అమ్మనాన్నల ప్రోత్సాహం, గురువుల ఆశీస్సులు, సూచనల మేరకు చదువే లోకంగా, చదువుతూ సామాజిక విషయాలపై దృష్టి సారించేవారమని, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన తన తండ్రి మ్యాకం సారయ్య ఆరోజుల్లో ఐటిఐ చదువు పూర్తిచేసి హుజురాబాద్ ఆర్టిసి డిపోలో ప్రస్తుతం స్టోర్ సూపర్‌వైజర్‌లో పనిచేస్తున్నాడని, తల్లి గృహిణిగా ఉంటూ తమ యోగక్షేమాలను చూసేవారన్నారు. జూనియర్ సివిల్ జడ్జిగా నియామకం కావడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని రమ్య అన్నారు. న్యాయ వృత్తిలో కొత్త అయినప్పటికి తనకంటే సీనియర్ న్యాయమూర్తుల సలహాలు, సూచనలు తీసుకుంటూ న్యాయ దేవత నియమ నిబంధనలకు కట్టుబడి తన వృత్తిని సామాజిక బాధ్యతగా స్వీకరించి కొనసాగిస్తానని రమ్య ప్రభాతవార్తకు తెలిపారు. తాను నిర్వహించే వృత్తిలో తప్పు చేసిన నలుగురు, తప్పుడు సాక్షాలు సృష్టించి శిక్ష పడక తప్పించుకుపోయిన కొంత మేరకు బరిస్తానేమో కానీ, ఏ తప్పు చేయని ఒక అమాయకుడికి దోషిగా శిక్ష పడకుండా తన వంతు కర్తవ్యాన్ని నేరవేరుస్తానన్నారు. చెల్పూర్ గ్రామానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన రమ్యను ఈ సందర్భంగా హుజురాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలుగా కొనసాగుతున్న చెల్పూర్ గ్రామ పౌరురాలు ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నేరేళ్ల మహేందర్ గౌడ్, చెల్పూర్ గ్రామానికి చెందిన కమలాపూర్ మండల విధ్యాధికారి ఇ రామకిషన్‌రాజు, కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రోఫెసర్ ఇ రాం భాస్కర్‌రాజు, న్యాయమూర్తిగా ఎంపికైన రమ్యకు అభినందనలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త



## రాంపూర్ లో నిత్య జనగణ ప్రారంభం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం రాంపూర్ గ్రామంలో సోమవారం నిత్య జనగణ కార్యక్రమాన్ని మల్యాల జడ్‌పిటిసి కొండపలకల రామ్ మోహన్ రావు, సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు. గ్రామానికి చెందిన కాకర తిరుమల రెడ్డి, ఆయిల్ లేని లింగారావు, కొంచెపు గంగాధర్ ఎస్ఎస్ఆర్ఈ స్టోన్ క్రషర్ దాతల సహాయంతో గ్రామంలో మూడు చోట్ల మైకులను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించేందుకు గాను నిత్య జనగణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కారోబార్ తో పాటు వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అందత్వ రహిత తెలంగాణ కోసం సదాశయ ఫౌండేషన్ కృషి

జమ్మికుంట, ప్రభాత వార్త:



అందత్వ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం సదాశయ ఫౌండేషన్ కృషి చేస్తుందని సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నరహరి అన్నారు. జాతీయ నేత్ర పక్షోత్సవాలలో భాగంగా సోమవారం జమ్మికుంటలోని వర్తక సంఘం కమ్యూనిటి హాల్‌లో శిక్షణ పొందుతున్న యోగా మిత్రులకు సదాశయ షౌండేషన్ జిల్లా అధ్యక్షులు నరహరి నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. దేశంలో 14 లక్షల మంది కార్నియల్ అంధులు చీకటి జీవితాలను అనుభవిస్తున్నారని వారిలో 60 శాతం మంది 12 సంవత్సరాల లోపు బాల బాలికలు ఉండడం విచారకరమని, బాధాకరమని, దీనిని దృష్టిలో పెట్టుకుని కార్నియల్ అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రం కోసం సదాశయ ఫౌండేషన్ గత 14 సంవత్సరాలుగా కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ అంధత్వ నివారణకు మరణానంతరం మనం చేసే నేత్రదానం వలన ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చునని అన్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటికే వచ్చి నేత్ర సేకరణ చేస్తారని పేర్కొన్నారు. కాబట్టి దయచేసి మరణానంతరం మనకు ఎందుకు ఉపయోగపడని శరీర బాగాలను దానం చేసి మానవ జన్మను ధన్యం చేసుకుందామని విజ్ఞప్తి చేశారు.

## వాగ్ధేవి పాఠశాలలో ఘనంగా ఓనం సంబరాలు

మల్యాల, ప్రభాత వార్త:




మల్యాల మండల కేంద్రంలోని వాగ్ధేవి విద్యాసంస్థలలో సోమ వారం ముందస్తు ఓనం పండుగ సంబరాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి విద్యార్థులచే మహాబలి రూపంలో పూలతో అలంకరించి నృత్యాలు చేశారు. అందంగా ముగ్గులు వేసి పూలతో అలంకరించి విభిన్న రీతిలో ముందస్తు ఓనం పండుగ సంబరాలను ఘ నంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోకల నరేష్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తండా నాయకులు, ప్రజలు దసరా నాయక్ తండాలో శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్, మారి యమ్మల ఆలయ నిర్మాణానికి దసరా నాయక్ తండా ప్రజలు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సంత్ సేవలాల్ మహారాజ్, మారియమ్మల ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు లావుడ్య మోహన్, రాజు, సత్యం, లింబ, పిర్య, తిరుపతి, దేవా, సంతోష్, లక్ష్మణ్, శ్రీనివాస్ తో తండా ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం సర్వపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎన్నో ఏళ్ళుగా ప్రహరీ గోడ లేక ఇబ్బందులు పడుతున్న వైనాన్ని స్థానిక బలవంతపూర్ ఎంపిటిసి సంఘని రవి, మల్యాల ఎంపిపి విమలకు విజ్ఞప్తి చేయగా, పాఠశాల గోడ నిర్మాణానికి మండల పరిషత్ నుండి రెండు లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు బలవంతపూర్ ఎంపిటిసి సంఘని రవి, స్థానిక సర్పంచ్ ఆకుల గంగమ్మ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి సభ్యులు అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులు టి-9 టికెట్లు రద్దు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

రాఖీ పండగ సందర్భంగా ఆర్టీసి పల్లె వెలుగు బస్సుల్లో టి-9 టికెట్లు రూ.50, రూ.100లు నాలుగు రోజుల పాటు అనగా ఈనెల 29 నుండి వచ్చె నెల 1వ తేది వరకు రద్దు చేస్తున్నట్లు సంస్థ నిర్ణయం తీసుకుందని సెప్టెంబర్ 2 తేది నుండి యాదావిధిగా అందుబాటులో ఉంటాయని మెట్‌పల్లి డిపో మేనేజర్ వేదవతి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ రాఖీ పండగ సందర్భంగా ఆదిక రద్దీ దృష్టా య, ప్రయాణీకుల వివరాలు టింలో పొందుపరచడం కష్టమని తెలిపారు. ప్రయాణీకులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలు ఆర్టీసి బస్సులో ప్రయాణించి సుఖంగా గమ్యస్థానం చేరుకోవాలని తెలిపారు.

## సిఎం సహాయనిధి ఎల్డీసి మంజూరు చేయించిన చల్మెడ లక్ష్మి నరసింహ రావు

రుద్రంగి, ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గంగం చిన్నారెడ్డికి ఒక లక్ష రూపాయల సిఎం సహాయనిధి ఎల్డీసి కి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు మంజూరు చేయించారని రుద్రంగి జడ్‌పిటిసి గట్ల మీనయ్య సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గంగం చిన్నారెడ్డికి చికిత్స నిమిత్తం సిఎం సహాయనిధి ఎల్డీసి ఇప్పించాలని కోరగా చల్మెడ లక్ష్మి నరసింహ రావు వెంటనే స్పందించి ఒక్క రోజులోనే ఒక లక్ష రూపాయల సిఎం సహాయనిధి ఎల్డీసిని మంజూరు చేయించడం జరిగిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని చల్మెడ లక్ష్మి నరసింహ రావు తెలపడం జరిగిందన్నారు. ఎల్డీసి మంజూరుకు కృషి చేసిన చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు బాధిత కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రజక సంఘ భవనానికి నిధులు కేటాయించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట గ్రామ రజక సంఘ భవన నిర్మాణానికి నిదులను కేటాయించాలని రజక సంఘం సభ్యులు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను కోరారు. ఈ మేరకు బూర్గుపల్లిలోని ఆయన నివాసంలోఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నిధుల మంజూరికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి లత రాజేశం, కో ఆప్టెట్ ఫోరం జిల్లా అద్యక్షులు ఎండి షఫిక్ రహ్మాన్‌పాషా, బిఆర్ఎస్ గ్రామ ఉపాధ్యాక్షులు రాచకొండ సంతోష్, రజక సంఘం అద్యక్షులు రాచకొండ లచ్చయ్య, ఉపాధ్యాక్షులు రాచకొండ మల్లయ్య, కోశాధికారి పాలమాకుల మునిందర్, కార్యదర్శి గంగాధర శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు రాచకొండ మహేష్, కనుకయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పథంలో దూసుకుపోతున్న రామగుండం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త

ప్రగతి పథంలో రామగుండం దూసుకుపోతున్నదని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 36, 44, 45 డివిజన్ పరిధిలోని తిలక్ నగర్‌లో రూ.25లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదేవిధంగా 38వ డివిజన్‌లో 14వ ఆర్థిక సంఘం రూ.20లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో రామగుండంలో అభివృద్ధి కుంటు పడిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. మరోమారు తనకు అవకాశం కల్పిస్తే రామగుండంను మరింత అభివృద్ధి చేసి చూపుతానని అన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ నాగేశ్వర రావు, కార్పొరేటర్ కొమ్ము వేణుగోపాల్, దొంత శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, జంగ సరోజన, నాయకులు



రాకం వేణు, జెవి రాజు, నీరటి శ్రీనివాస్, ఐ.సత్యం, అక్షర మల్లేష్, బెందే నాగభూషణ్ గౌడ్, బెంద్రం రాజిరెడ్డి తదితరులున్నారు.

## టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలికి ధన్యవాదాలు తెలిపిన సింగరేణి యువ నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి బదిలీ వర్కర్స్ అందరికీ జనరల్ మజ్దూర్ ప్రమోషన్ ఇప్పించేందుకు కృషి చేసిన టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సింగరేణి యువ నాయకులు హైదరాబాద్‌లో సోమవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ కేంద్ర కోశాధికారి వెంకటేష్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వానికి వారధిగా కల్వకుంట్ల కవిత తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సింగరేణిలో 19,463 ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెంట్, గృహ రుణం, పది లక్షలపై వడ్డీ చెల్లింపు, ఉచిత కరెంట్, ఉచిత ఏసి సౌకర్యం, 30శాతం లాభాల వాటా, పది రేట్లు మ్యాచింగ్ గ్రాంట్ ఇలా అనే హక్కులను సాధించారని తెలిపారు.

## నేడు హైదరాబాద్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్రంలో మోడీ సర్కారు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నేడు హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ఉద్యమంలో బొగ్గు గని కార్మికులు ముందు వరుసలో ఉన్నారని, వందలాది మంది బొగ్గు కార్మికులు హైదరాబాద్‌కు తరలి వచ్చి నిరసన ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఈ.నరేష్, మల్యాల దుర్గయ్య, పెరుక మొండయ్య, ఇంజపురి సాంబయ్య, రాంకీ, మానుక మధూకర్, మర్రి శ్రావణ్, శ్రీకాంత్, బొట్టు రవి, జనగామ మల్లేష్, జనగామ రాజన్న, టి.రాంకీ, శ్రీకాంత్, మధూకర్, మర్రి శ్రావణ్, జాగేటి సతీష్ తదితరులున్నారు.

## అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరోసారి సహాయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నిరుపేద కుటుంబానికి చెందిన వొల్లాల జ్యోతి వివాహం కోసం అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరోసారి సహాయం అందించారు. గత నాలుగు రోజుల క్రితం జ్యోతికి చీర, నగదు అందించగా, మరికొంత మంది దాతల సహకారంతో అభయ సభ్యులు మంచికట్ల చరణ్ తేజ 10వేల రూపాయలు, పెద్దపల్లి రవి స్వప్న దంపతులు వెయ్యి రూపాయలు అందించారు. మొత్తం 11వేల రూపాయలను అభయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం జ్యోతికి అందించారు. కార్యక్రమంలో రంగశెట్టి వెంకన్న, సంఘాల లక్ష్మణ్, లలిత, సతీష్ తదితరులున్నారు.

## స్పందనలో ఓనం పండుగ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో సోమవారం కేరళ ఓనం పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ పూలతో అలంకరించిన ముగ్గు ముందు పండ్లు, బెల్లం, అటుకులు సంబంధించిన ప్రసాదాలను ముందుంచి కేరళ ఓనం పండుగను ఘనంగా చేపట్టారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు పిఎస్ సురజా పండుగ విశిష్టతను పిల్లలకు వివరించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాఠశాలలోని కేరళ విద్యార్థులకు ఓనం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ రావు, ఉపాధ్యాయులు వనిత, పద్మ, మాధవి, అమల, అనూష, రిజ్వానా, ఫర్హానా, అరుణ, కృష్ణవేణి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## సింగరేణి కార్మికులకు రాఖీ కట్టి ఆశీర్వాదం కోరిన కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి కార్మిక క్షేత్రమైన ఆర్జీ 1, ఓసిపి 3, సిఎస్‌పి, ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లలో జడ్పిటిసి, బిఆర్ఎస్ నాయకురాలు కందుల సంధ్యారాణి రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను కలిసి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నిజ జీవితంలో అన్నదమ్ములు లేని నాకు సింగరేణి కార్మికులనే అన్నదమ్ముల్లుగా భావించుకుంటూ ప్రతీ సంవత్సరం సింగరేణి కార్మికుల మధ్యనే రాఖీ వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు. కార్మికుల సహకారంతోనే రాజకీయ రంగంలో ముందుకు సాగుతున్నామని అన్నారు. భవిష్యత్‌లో సింగరేణి కార్మికులకు అండగా ఉంటూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనిఅ న్నారు. కార్యక్రమంలో ఆమెతోపాటు సంపూర్ణ, రజిత, మంగ, బడికెల రాజేష్, విజయ్, పెద్ది సమ్మయ్య, శ్రీనివాస్, రాజబాబు, రాంచందర్, బుర్ర సత్యనారాయణ, దారబోయిన మల్లయ్య, చంద్రయ్య తదితరులున్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజ హరీష్ ప్రథమ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.




ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుడు ముంజ హరీష్ సంస్మరణ సభను గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సభకు ముందు హరీష్ చిత్ర పటానికి ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ, జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీలో ఉద్యోగం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయి ఉద్యోగం పోయి పెట్టిన డబ్బులు తిరిగి రాక నిరాశ నిస్పృహలకు లోనై ఇక డబ్బులు రావని తెలిసి తన ఛావుతోనైనా ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం కోసం డబ్బులు పెట్టిన వారందరికీ డబ్బులు తిరిగి చెల్లించాలని తన లేఖలో పేర్కొని ఆత్మహత్య హరీష్ ఆత్మహత్య చేసుకున్నాడని, ఇది బాధాకరమని, ఇప్పటికైనా దళారులు, సబ్ కాంట్రాక్టర్లు ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు వెంటనే డబ్బులు తిరిగి చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, ఎం.దుర్గయ్య, కొండి మొగిలి, కె.ఎల్లయ్య, ఎస్.రాజేందర్, తిప్పని రాంకీ, రావుల సురేష్, సతీష్, అరకుటి కుమార్, బొల్లం సతీష్, రాహుల్, రమేష్, ప్రవీణ్, రూపేష్, అనిల్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## నిరుపేద పద్మశాలి యువతి వివాహానికి సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ ఏరియా పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రాంతానికి చెందిన నిరుపేద పద్మశాలి యువతి వొల్లాల జ్యోతి వివాహానికి సేవా సంఘం పూర్తి బాధ్యతలు తీసుకుంది. సోమవారం పెండ్లికి సంబంధించి బీరువా, కూలర్, డ్రెస్సింగ్ టేబుల్, పెండ్లి బట్టలు, స్టీల్ సామాన్లు, వంట సామగ్రి, బియ్యం, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 కిలోల బియ్యం, నగదు అందజేశారు. కాలనీ పద్మశాలి సంఘం, టిఆర్‌పిఎస్ అధ్యక్షులు రామ శ్రీనివాస్, సామల రవి, పోరండ్ల ప్రవీణ్, విజయ చంద్రశేఖర్‌తోపాటు అనేక మంది స్పందించి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సత్యనారాయణ, ఆడెపు శంకర్, పిట్ట లక్ష్మీనర్సయ్య, బాలరాజ్‌కుమార్, కొండ సంపత్, కొండి లక్ష్మీపతి, శంకర్, తాటిపాముల రామస్వామి, అయిత శివ కుమార్, విజయానంద్, రామక్రిష్ణ, రవీందర్, శరత్, నాగరాజు తదితరులున్నారు.



# అవినీతి ఎమ్మెల్యేలకే పెద్దపీట వేస్తున్న సిఎం కెసిఆర్

**- టిపిసిసి అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



రాష్ట్రంలో అవినీతి పరుల ఎమ్మెల్యేలకే ముఖ్య మంత్రి కెసిఆర్ టిక్కెట్లు ఇచ్చారని టిపిసిసి అధికార ప్రతినిది మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు గంగాధర మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లలో చొప్పదండి నియోజకవర్గానికి ఏం చేశారో నారాయణపూర్‌గ్రామంలో చర్చకు సిద్దమా అని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు సవాల్ చేశారు. అవినీతికి కొత్తదారులు వెతుకుతూ కెరాఫ్ అడ్రస్‌గా నిలిచాడన్నారు. కప్పం కట్టు సంక్షేమ పథకాలు పట్టు అనే విధంగా చొప్పదండి నియోజకవర్గంలో అవినీతి పాలన సాగుతొం దన్నారు. ముడుపులు చెల్లించిన వారికే సంక్షేమ పథకాలు ఇస్తూ నాలుగేళ్లు పూర్తైయిన మోత ఓటిలకు అతిగతి లేదన్నారు.బారీ వర్షాలకు ఆరు చెక్‌డ్యాములు కొట్టుకుపోవడంతో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పంట నష్టం జరిగే నెలలు గడుస్తున్న రైతులకు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పదివేల నష్టపరిహారం ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించగా నియోజకవర్గంలో ఒక్క రైతుకు నష్టపరిహారం అందించలేదన్నారు. కొండగట్టు బస్సు ప్రమాద బాదితులకు ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగాలు రాలేదని పోతారం రిజర్వాయర్ సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వేసిన చందంగా ఉందని నారాయనపూర్ ఎడమ కాలువ కుడి కాలవ పనులు నాలుగేళ్లు గడిచిన అసంపూర్తిగానే ఉన్నాయని మిడ్‌మానేరు ముంపు బాదితుల సమస్యలను తీర్చడం ఎమ్మెల్యే విఫలమైనడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గంగాధర చొప్పదండి, రామడుగు, బోయినిపల్లి, కొడిమ్యాల, మండల అద్యక్షులు పురమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, బొమ్మరవేణి తిరుపతి, వన్నెల రమణారెడ్డి, చిలువేరి నారాయణ, బ్లాక్ కాంగ్రెస్‌అద్యక్షులు దుబ్బాసి బుచ్చయ్య, బ్లాక్‌కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు తోట సంధ్య కరుణాకర్, ఎంపిటిసి సభ్యుడు ఉయ్యాల శ్రీనివాస్, కోల రమేష్, బూర్గు గంగన్న, గంగాధర సుదర్శన్, సయ్యద్ హుస్సేన్, మహేష్, మల్లేశం, భాస్కర్, రాంరెడ్డి, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు

**శాసనసభ్యులు సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



మహిళలు సంఘాలుగా ఏర్పడిఅన్ని రంగాలలో రాణిస్తున్నారని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలోని మహిళా సమైఖ్య సంఘాలతో ఏర్పాటు చేసిన అమ్మ హోటల్ ప్రారంభించి మాట్లా డారు. కరీంనగర్ జిల్లాలో అత్యుత్తమ సంఘాలతో వస్తు వులు తయారు చేస్తున్నారని అన్నారు. గంగాధర మండల పరిధిలోని కరివేపాకు, మునిగాకు పోడి తయారు చేసి అన్ని చోట్ల పంపిస్తున్నారని అన్నారు. మండల స్థాయి, రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకుంటున్నారని అన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యేకు మహిళలు రాఖీ కట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మెన్ లోకిని ఎల్లయ్య, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు రాజగోపాల్ రెడ్డి, తిర్మల్‌రావు, ఎపిఎం పవన్‌అధికారులు పాల్గొన్నారు.

# అనాధ చిన్నారులకు ఆర్థిక చేయూత

రామడుగు ప్రభాతవార్త:



మండలం లోని గోపాల్‌రావుపేట గ్రామంలో తండ్రి దూరమై తల్లి మరణించడంతో అనాధలుగా దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు చిన్నారులకు పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘ సభ్యులు సోమవారం యాభైవేల రూపాయాల ఆర్థిక సహయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. కాగా నేచర్ యూత్ క్లబ్ సింగపూర్ మిత్రుల సహాకారంతో బాదిత చిన్నారులకు 32216 రూపాయల నగదు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అద్యక్షులు కోలిపాక మల్లయ్య, యువజన సంఘం అద్యక్షులు అలువాల విష్ణు,మచ్చ లచ్చయ్య, కోలిపాక కమలాకర్, కాసారపు పర్శరాం గౌడ్, బుర్ర శ్రీకాంత్ గౌడ్, గడ్డం రత్నాకర్, సాగర్, రవి శాస్త్రీ మహేష్, మహిపాల్, మోర భద్రేశం, కోలిపాక మల్లేశం, సిరిపురం సత్తయ్య, మామిడాల పర్శరాములు, గోన రాజు, నాగరాజు, రాములు, గంగాధర్, సిరిపురం మల్లేశం, గంగారాజు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి నియోజకవర్గంలో ఎగిరేది గులాబి జెండానే

గంగాధర ప్రభాతవార్త:



చొప్పదండి నియో జక వర్గం ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను గెలి పించుకుంటామని గం గాధర మండల బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు దీమా వ్యక్తం చేశారు. సోమ వారం బూర్గుపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన తాజా, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ చైర్మెన్‌లు, ఎఎంసి చైర్మెన్, కొండగట్టు పిఎసిఎస్, ఎఎంసి డైరెక్టర్‌లు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.

# కొక్కెరకుంటలో కమ్యూనిటీ గ్రంథాలయం ప్రారంభం

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ కరీంనగర్ ఎక్స్‌లెన్స్ వారి సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో అంబేద్కర్ కమ్యూనీటి భవనంలో గ్రంథాలయాన్ని జెఎఫ్ఎస్ జితేందర్ మాన్ జెసిఐ వైస్ ప్రెసిడెంట్ ఇండియా వారి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటి లైబ్రరీ ప్రారంభించడం పట్ల సంతోషంగా ఉందని అదేవిదంగా గ్రంథాలయం ప్రతి వ్యక్తితోపాటు విద్యార్థికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. గ్రంథాలయం ద్వారా జ్ఞానాన్ని పెపొందించుకుని యువతి యువకులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. జెసిఐ సామాజిక బాద్యతగా తమవంతు పలు సేవా కార్యక్రమాలను చేపడుతుందని యువత కూడా సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం రైజింగ్ సన్ యూత్ క్లబ్‌అద్యక్షులు గజ్జెల అశోక్ మాట్లాడుతూ గ్రామ విద్యార్థులు, యువత కమ్యూనిటి లైబ్రరీని ఉపయోగించుకోవాలని అన్నారు. తమకు సహకరించిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ కరీంనగర్ ఎక్స్‌లెన్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సరస్పంచ్ ఉమ్మెంతుల అభిషేక్ రెడ్డి, జెసిఐ జడ్‌పి విధి గుప్తా, జడ్‌విపి అభినయ్, జడ్ఒ ఫయాజ్, జెసిఐ కరీంనగర్ ప్రెసిడెంట్ రాధిక జన్మించి, రైజింగ్ సన్ యూత్ క్లబ్ అద్యక్షులు గజ్జెల అశోక్, జిల్లా యువజన అవార్డు గ్రహీత, శ్రీజ, నాగరాజు, శ్రీనివాస్, జెరిపోతుల నర్సయ్య, అద్యక్షులు అంబేద్కర్ యువజన సంఘం జెరిపోతుల పర్శయ్య, జెరిపోతుల మహేష్, అజయ్, వెంకటేష్, సతీష్, గజ్జెల రాజకుమార్, జిల్లెల అరవింద్, విష్ణు, కార్తిక్, పాల్గొన్నారు

## చొప్పదండి వార్త



# వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:



రానున్న అసెంబ్లి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయాలని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జీ కొకంటి శేఖర్ అన్నారు. ఈమేరకు 6, 8వ వార్డులలో గడపగడపకు తిరుగుతూ ప్రజలను చైతన్యం చేసి మాట్లాడారు. బిఎస్పీ అదినేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉన్నత ఉద్యోగ బదీలి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం రాజకీయంలోకి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు ఇరుగురాల రమేష్, పట్టణ కార్యదర్శి వడ్లూరి మహేందర్ ,వెదురుగట్ట బూత్ అద్యక్షులు ఉదయ్, మహ్మద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా చదివితే విజయం బానిస అవుతుంది

చొప్పదండి ప్రభాతవార్త:




నేటి పోటీ ప్రపంచంలో పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివితే విజయం బానిస అవుతుందని వీణాదరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థి అభ్యున్నతికి ఉపాధ్యాయుల కృషితోపాటు తల్లిదం డ్రుల సంపూర్ణ సహకారం కూడా అవసరముండాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన మేరకు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకుని సమాయన్ని వృదా చేయకుండా అంకితబావంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత ఫలితాలను సాధించవచ్చని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఉత్తీర్ణతకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బోదన ఉపాధ్యాయులు మల్లేశం, అంజనేయులు, చంద్రశేఖర్, మహేందర్, మదుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల స్థలాన్ని విద్యావసరాలకు వినియోగించాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలాన్ని విద్య అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సంబోజి సునిల్ కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. జూనియర్ కళాశాల స్థలంలో 100 పడకల ఆసపత్రిని నిర్మించాలని ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రిని మరోచోట నిర్మించాలని కోరారు.

# ఆలయ పరిసరాల్లో దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోరా...

**- క్యూలైన్లను పరిశీలించిన బిజేపి నాయకులు**

వేములవాడ ప్రభాతవార్త:



దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో దుర్గంధం వెదజుల్లతొందని బిజేపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాజన్న ఆలయ క్యూలైన్లు చెరువు ప్రాంతాలను బిజేపి జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ ఆద్వర్యంలో పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో పారిశుద్యం పడకేసిందని శానిటేషన్ విభాగం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రావణంలో వేలాది మంది భక్తులు స్వామివారి దర్శించుకునేందుకు వస్తారని వారి మనోబావాలు దెబ్బతీయకుండా చూసే బాద్యత ఆలయ అధికారులపై లేదా అని ప్రశ్నించారు. దేవాలయ అధికారులు పూర్తిగా దాయం పైన దృష్టి సారించారని భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తున్నారని మండిపడ్డారు. ఆలయంలోపల ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అద్యక్షులు సంతోష్‌బాబు, బిజేపి నేతలు అన్నారం శ్రీనివాస్, సంటి మహేష్ పాల్గోన్నారు.

# సంస్కృత పాఠశాలలో ఘనంగా విశ్వ సంస్కృత బాష దినోత్సవం

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని సంస్కృత పాఠశాలలో సోమవారం శ్రావణ రాఖీపౌర్ణమి పురస్కరించుకుని విశ్వ సంస్కృత బాషా దినోత్స వమును ఘనంగా నిర్వహించారు. ప్రిన్సి పాల్ ఆవుల మల్లారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వారోత్స వాలను సోమవారం నుంచి ఆదివారం వరకు నిర్వహిస్తామని తెలిపారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలతో పాటు కవిత్వం, తర్కం, వ్యాకరణం, తత్వం, గణితం, ఖగోళం వంటి శాస్త్ర సాంకేతిక అంశాలన్నీ సంస్కృత సాహిత్యంలో పొందుపరచబడినవేనని అన్నారు. నేటి ఆదునిక విజ్ఞానానికి సంస్కృత సాహిత్యం గొప్ప బాండాగారం అని పేర్కొన్నారు. కాబట్టి సంస్కృత బాష గొప్పతనం, ఆ సాహిత్యంలో ఉత్తమ విలువలను అందరికి తెలియజేసేలా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. నేటి ఆదునిక సాంకేతిక సమాజంలో ఉత్తమ పౌరుల అవశ్యకత అవసరం అన్నారు. అలాంటి ఉత్తమ పౌరులను తయారు చేయాలంటే వారికి చిన్నతనం నుంచే నైతిక విలువలతో కూడిన విద్యను బోధించాలని మాట్లాడారు. అలాగే వారిలో సత్ప్రవర్తనను కలిగించే ధర్మబోధనను కూడా చేయలన్నారు. ఇలాంటి గొప్ప విలువలతో నిండి ఉన్న సంస్కృత సాహిత్యాన్ని విద్యార్థులకు దశలవారిగా బోదిస్తూ వస్తే తప్పనిసరిగా వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారని తెలిపారు. విద్యార్థులు



సంస్కృత ఉపన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సి పాల్ రమాదేవి, అద్యాపకులు డాక్టర్ చందా ప్రకాష్, భక్తియర్, డాక్టర్ సందవేని తిరుపతి, ఉపాధ్యాయులు నాగజ్యోతి, తిగుళ్ల శ్రీకాంత్, నాగరాజు, సుమలత, శ్రీలత, తిరుపతి రెడ్డి, శిరిషా, తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డు ప్రమాధంలో యువకుడు మృతి


గంభీరావుపేట, ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాధంలో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో చోటుచేసుకుంది. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేట గ్రామానికి చెందిన బరిగే రాజశేఖర్ (30) యువకుడు మృత్యువాతకు గురయ్యాడు. కుటుంభికుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం ఇంటి నుండిద్విచక్ర వాహనంపై వెళ్లిన రాజశేఖర్ సోమవారం మృతి చెందినట్లు సమాచారం అందినట్లు ఫిర్యాదులో తెలిపారు. రాజశేఖర్ మేస్త్రీ పని చేస్తుండి పని నిమిత్తం దుబ్బాక గ్రామానికి చెందిన జంగిటి మహేష్‌తో కలిసి ద్విచక్ర వహనంపై మాచారెడ్డి మండల కేంద్రానికి వెళ్లినట్లు తెలిపారు. తిరుగు ప్రయాణంలో సాయంత్రం ద్విచక్ర వహనం అదుపుతప్పి నర్మాల గ్రామ శివారులోని మూలమలుపు వద్ద చెట్టుకు ఢీ కొట్టినట్లు వివరించారు. రాజశేఖర్ తలకు తీవ్ర గాయలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుకన కూర్చున్న మహేష్‌కు గాయాలు కావడంతో ఆస్పత్రికి వెళ్లినట్లు కుటుంభికులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య, ఒక కూతురు కల్గిఉన్నారు. సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన పాలక వర్గ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మధు సూదన్ రావును ముత్తారం గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేశారు. కలిసిన వారిలో ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, వార్డు సభ్యులు సంకె కుమార్, బేధ సంపత్, కేతిరి మహేశ్వరీ మల్లేష్, మల్యాల లక్ష్మి దేవేందర్, అమ్ముకుమార్, కోల స్వప్న విజయ్, గుడి రాములు, అనంతుల రజిత రాజేందర్, రేపాల రాజేశ్వరీ చేరాలు పాల్గొన్నారు.

# యుఎస్‌పిసి మహాధర్నాను విజయవంతం చేయండి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండల కేంద్రంలోని జెడ్‌హెచ్ఎస్ పాఠశాలలో సెప్టెంబర్ 1న ధర్నాచౌక్ హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వినర్ పి.ఈశ్వర్‌రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఆర్‌సి కమిటి వేయాలని, జూలై నుండి ఐఆర్ ప్రకటించాలని, ఉపాధ్యాయుల ప్రమోషన్స్, ట్రాన్స్ ఫర్స్ చేపట్టాలని, సిపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్స్ అమలు చేయాలని, ఐటి పరిమితి పెంచాలని పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమ హక్కుల కోసం చేసే ఈ మహాధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వినర్ పి.ఈశ్వర్‌రెడ్డి, డిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు సార్ల సంపత్, డిటిఎఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్షులు చిటికెన వేణు, ఇల్లందకుంట మండల టిఎస్‌సిఎస్‌టియుసి అధ్యక్షులు పాన్యానాయక్, ఉపాధ్యాయులు వెంకట్రాజం, శంకర్, సత్యనారాయణ, మారుతి, స్వామి, నాగరాజు, మల్లయ్య, వీరస్వామి, పద్మ, శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి గుడికి రూ.50వేల విరాళం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని తొగర్రాయి గ్రామంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం విరాళంగా 50వేల11 రూపాయలను విరాళంగా పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య ముదిరాజ్, వారి కుమారులు కొలిపాక సంపత్, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక చిరంజీవిలు షిషర్మెన్ జిల్లా డైరెక్టర్ ఐలవేణి వీరాస్వామికి అందజేశారు. ఈ సందర్భం వారికి సంఘం తరుపున ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పిట్టల రామస్వామి, పోచయ్య, మొండయ్య, తిరుపతి, రమేష్ తదితరులున్నారు.

## వేములవాడ వార్త

# కళాతపస్వి యెల్ల పోశెట్టి బయోపిక్ షూటింగ్ పూర్తి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :

కళాతపస్వి యెల్ల పోశెట్టి బయోపిక్ మూడో ఎపిసోడ్ షూటింగ్ పూర్తి చేయడం జరిగిందని ఆ బయోపిక్ స్క్రీన్ ప్లే, దర్శకులు నాదమునుల రామారావు, అలువాల ఏడుకొండలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యెల్ల పోశెట్టి, బొడ్డు రాములు, సావనపల్లి శ్రీనివాస్, వారాల దేవయ్యతో పాటు కెమెరామెన్ నిజాముద్దీన్, సినీ గ్రాఫిక్స్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న నిత్యాన్నదాన సత్రానికి లక్ష విరాళం

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ నిత్యాన్నదాన సత్రానికి హైద్రాబాదుకు చెందిన కోమల ఆగస్త్య దంపతులు లక్ష రూపాయల విరాళం అందించారు. లక్ష రూపాయల చెక్కును ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు, ఉపాధ్యాయులు, చంద్రశేఖర్‌కు అందజేశారు.

# సమస్త సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది.. అభివృద్ధి చేస్తా

**- బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింగరావు**

కథలాపూర్, ప్రభాతవార్త



వేములవాడ నియోజకవర్గంలోని సమప్త సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సి ంగరావు అన్నారు. మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో విలేకర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి పతం వైపు నడిపిస్తున్న కేసీఆర్‌ను మూడో సాయి సీయం చేయడానికి పట్నం నుండి పల్లె దాక ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. 1985నుండి రాజకీయాల్లో చిత్తశుద్ధితో పనిచేస్తానని, సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉన్నానన్నారు. సంక్షేమ పథకాల ద్వారా వేములవాడ నియోజకవర్గానికి ఏటా రూ. 3వందల కోట్ల రూపాయలు అందుతున్నాయని, ఎస్సారెప్పీ కెనాల్ 50సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతానికి రావడం వల్ల ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, మండల రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, సర్పంచ్ ఎంజి.రెడ్డి, కల్లెడ శంకర్, వైస్ ఎంపీపీ కిరణ్‌రావు, నాయకులు గుండారపు గంగాధర్, ఎస్ఆర్ఆర్ పంక్షన్ హాల్ అధినేత మామిడిపల్లి రవి, ఫ్యాక్స్ చైర్మెన్ దాసరి గంగాధర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌తో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం

మంథని -ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన డిక్లరేషన్‌ను ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే చేవెళ్ల నుండి ప్రకటించిన నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని మంథని డివిజజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేసిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చేవెళ్లలో జరిగిన ప్రజాగర్జనలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అద్యక్షుడు ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో ఉన్న అంశాలను రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయటం జరుగుతుందన్నారు. ఈ డిక్లరేషన్ గురించి మంథని నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి కాంగ్రెస్‌విజయంలో దోహద పడాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి కెసిఆర్ ప్రభుత్వం దళిత గిరిజనులపైన ఎన్నో భౌతిక దాడులు జరుగుతున్నాయని మంథని నియోజకవర్గంలో గడిచిన 9 సంవత్సరాలుగా



దళిత గిరిజన సోదరులపై దాడులు హత్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేశ్, నాయకులు శశిభూషణ్‌కాచే, ఒడ్నాల శ్రీనివాస్, వేల్పుల రాజు, పోలు శివ, పేరవేన లింగయ్యయాదవ్, రావికంటి సతీష్, గోటికారి కిషన్, కుడుదుల వెంకన్న, రాం రాజశేఖర్, బూడిద శంకర్, ఊదరి శంకర్, పార్వతి కిరణ్, దొరగోర్ల శ్రీనివాస్‌యాదవ్, మాచిడి రవితేజగౌడ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు ఉమెన్ సేఫ్టీపైఅవగాహన

మంథని - ప్రభాతవార్త

సైబర్ మోసలు ఉమెన్‌సేఫ్టీపైన స్థానిక మైనార్టీ పాఠశాల విద్యార్థినీలకు సోమవారం మంథని ఎస్సై కిరణ్ ఆధ్వర యంలో అవగాహన కల్పించారు. రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు మహిళల భద్రత - పోలీసుల భాద్యత అనే అంశంపైన అవగాహన కల్పించారు. విద్యార్థినిలు ఆన్‌రైడ్ ఫోన్‌లు ఎక్కువగా ఉపయోగిస్తుంటారని సైబర్ మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువా ఉంటాయని దీని విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. మహిళలు విద్యార్థిని ల కోసం షీటీం లు ఉన్నాయని ఏవిధమైన ఇబ్బందులు సమస్యలు ఉన్నను షీటీంకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్స్‌పాల్‌తో పాటు రెండవ ఎసై్స రాణి ఉన్నారు.

## రాఘవపట్నంలో గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షన్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023లో భాగంగా జగిత్యాల జిల్లాలోని 26 గ్రామాల్లో శాంపిల్ సర్వే బృందం పరిశీలనలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల రాఘవపట్నం గ్రామాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సర్వేలో భాగంగా గ్రామంలోని 15 ఇండ్లను పరిశీలించి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణ,తడిపొడి చెత్త నిర్వహణ,ఇంకుడుగుంత నిర్వహణపై ఇంటి సభ్యులతో చర్చించడం జరిగింది.గ్రామ పంచాయతీ కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,రామాలయం అక్కడి మరుగుదొడ్డి నిర్వహణ తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలపై నిర్వాహకులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం నుండి పి.శ్రీనివాస్,డిఆర్డీవో నరేష్,ఎంపిడివో నవీన్,ఎంపివో సురేష్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి



మధుకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ ఒడ్నాల అంజయ్య,పంచాయతీ కార్యదర్శి అయితర వేణి కనుకలక్ష్మి,మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతిగౌడ్,గ్రామ పంచాయతీ పాలకవర్గం మండల పంచాయతీ కార్యదర్శులు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత,జ్యోతి,ఐకెపి అంగన్వాడీ టీచర్స్,ఎఎన్ఎం,వివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్,బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు,బిసి బంధు,దళితబంధు,గృహలక్ష్మి తదితర సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్,డాక్టర్ జెఎన్ వెంకట్,సాంబారి ప్రభాకర్,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ శైలేంధర్‌రెడ్డి,పడాల తిరుపతి,జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్మోహన్,కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్



సుఖేందర్,ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యం,జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ,బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,జెఎన్ సునీతాదేవి,పట్టణ,రూరల్ మండల అధ్యక్షులు,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండల ధర్మారం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు,ఉప సర్పంచ్ గోస్కుల గంగాధర్ తల్లి దేవేంద్రకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 18 వేల రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో వారికి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే



డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు గిద్దె శంకర్,గిద్దె రాజు,దండిగె శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి మండల ఇంఛార్జీగా సదాశివ్

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ రామగిరి మండల ఇంఛార్జీగా మంథనికి చెందిన ఎడ్ల సదాశివ్‌ను నియమించినట్లు జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్ తెలిపారు. సోమవారం జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ ఉత్తర్వులు జారీ చేయగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ నియామాక ఉత ్తర్వులు అందించారు. ఈ సందర్భంగా సదాశివ్ మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సునీల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజేందర్, అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్, కన్వీనర్, కోకన్వీనర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న చెన్నమనేని వికాస్‌రావు దంపతులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మహారాష్ట్ర మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్‌రావు తనయుడు, ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ చెన్నమనేని వికాస్‌రావు దీప దంపతులు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలో చేరనున్న నేపథనయంలో ముందుగా రాజన్నను దర్శించుకున్నట్లు తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో సమావేశమయ్యారు.

## రూ.2.50 లక్షల ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఉండగా స్థానిక గ్రామ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం 2.50 లక్షల ఎల్వోసి లక్ష్మి కుటుంబ సభ్యులకు అంతర్గాం గ్రామంలో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.ఎల్వోసి అందించిన ఎమ్మెల్యేకు లక్ష్మి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,సర్పంచ్ బోనగిరి నారాయణ తదితరులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ అభివృద్ధిపై బి ఫౌండేషన్ ట్రైనింగ్

## 17 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సెంట్రల్ టీమ్ రాక

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో 05 రోజులు పర్యటిస్తున్న అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ (సెంట్రల్ టీమ్) మొత్తం బృందంలో 17 మంది సభ్యులు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై బి ఫౌండేషన్ ట్రైనింగ్ విద్యా,వైద్యం ఆరోగ్య,అగ్రికల్చర్ యాక్టివిటీస్ వీటిపై అవగాహన కలిగించారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష వారిని కలెక్టర్ కార్యాలయంలో కలిసిన 17 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 33 జిల్లాలు ఏర్పడిన కొత్తగా కలెక్టర్ కార్యాలయాలు నిర్మించుకొని ప్రజలకు అత్యంత చేరువలో ప్రభుత్వ పథకాలు చేరవేసేందుకు జిల్లా పాలన యంత్రాంగం విశేష కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలుస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సెంట్రల్ టీం వారికి వివరించారు.గ్రామ పంచాయతీ మల్యాల మండల ం,ముత్యంపేట,గొల్లపల్లి,తిరుమలాపూర్ రాయికల్ ఇటిక్యాల,కోరుట్ల మండలం నాగులపేట గ్రామాలలో ఈ బృందం పర్యటించి గ్రామ పంచాయతీ అభివృద్ధిపై ఫౌండేషన్ అవగాహన పెంపొందించుకుంటారు.ఈ సందర్భంగా



సెంట్రల్ టీం సభ్యులకు కలెక్టర్ అభివృద్ధి పథకాలను వివరించారు.ఫైనాన్స్,పవర్స్,అడ్మినిస్ట్రేషన్ ఈ అంశాలలో జగిత్యాల జిల్లా ముందజంలో ఉందన్నారు.తండాలు గ్రామ పంచాయతీలుగా మారాయని తెలిపారు.మౌలిక సదుపాయాలు,సమస్యల పరిష్కారంకై కృషి చేస్తున్నామని తెలిపారు.రైతుబంధు,రైతుభీమా ద్వారా రైతులను అన్ని విధాల ఆదుకుంటున్నామని చెప్పారు.అనంతర సెంట్రల్ టీం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ డిఆర్డీఏపిడి నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

## సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహణ

## ఆసరా ఫించన్ బదిలీ 3 రోజుల్లో పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు,లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు




వేడుకలు,తెలంగాణకు హరితహారం,ఆసరా ఫించను,గొర్రెల పంపిణీ,బిసి,మైనార్టీలకు లక్ష ఆర్థికసహాయం,గృహలక్ష్మి,దళితబంధు,ఇంటి పట్టాల పంపిణీ,జీవో 59,కారుణ్య నియామకాలు,జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వంటి పలు అంశాలపై సిఎస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించిన అన్ని అంశాలను సబంధిత అధికారులు సమన్వయంతో పూర్తిచేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో రూ.6.63 లక్షల నిధులతో ఎస్సీ సంఘం కమ్యూనిటీ హాల్,రూ.18.80 లక్షలతో నిర్మించిన మాడల్ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించి,గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో వృద్ధులు,దివ్యాంగులు,ట్రాన్స్‌జెండర్‌ల కోసం మొబైల్ మెడికేర్ యూనిట్,ఉచిత వైద్య సంచార వాహనం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.అనంతరం గ్రామానికి చెందిన బాలు గౌడ్ ప్రమాదవశాత్తు గాయపడగా పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధరవీంధర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ప్యాక్స్ చైర్మన్‌లుమహిపాల్‌రెడ్డి,సందీప్‌రెడ్డి,సర్పంచ్ బోనగిరి నారాయణ,ఎంపిటిసి



భూపెల్లి శ్రీనివాస్,ఉప సర్పంచ్ నోముల శేఖర్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి,నాయకులు,అధికారులు,కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా మాదిరిగా 11వ వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

కోల్ ఇండియా మాదిరిగా 11వ వేతన ఒప్పంద 23 నెలల ఏరియర్స్ ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3న చెల్లించాలని బిఎంఎస్ జాతీయ నాయకులు, జెబిసిసిఐ సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు జెబిసిసిఐ ఒప్పందం మే 20వ తేదీన కోల్‌కత్తా ఒప్పందం జరిగిన వెంటనే జూన్ మాసం నుంచి కొత్త జీత భత్యాలు చెల్లించిన విధంగా, కోల్ ఇండియా మాదిరిగా ఆగస్టు నెల జీతంతో సెప్టెంబర్ 3న చెల్లిస్తున్న విధంగా సింగరేణి కార్మికుల 23 ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్‌చేశారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 70 మిలియన్ టన్నుల



ఉత్పత్తి సాధించామని, 32వేల ఒక వంద ఎనభై నాలుగు కోట్లు వచ్చిందని 30.04.2023న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో వెల్లడించారని, అత్యధికంగా లాభాలు గడించిన సంస్థగా పేరు ప్రఖ్యాతులు సాధించిన సంస్థగా దేశానికి, రాష్ట్రానికి వెన్నెముకగా ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థలో ఏరియర్స్ చెల్లించడానికి ఇప్పటి వరకు సరైన వైఖరి ప్రకటించకపోవడం మూలంగా సింగరేణి కార్మికులలో అసంతృప్తికి గురవుతున్నారని, తక్షణమే ఏరియర్స్ చెల్లించేందుకు సర్క్యూలర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.




# మహిళల భద్రత పోలీసు బాధ్యత

ముత్తారం, ప్రభాతవార్త.



మహిళల భద్రత పోలీసుల బాధ్యతని మంథని సిఐ గడిగొప్పుల సతీష్ అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ముత్తారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఉమెన్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సిఐ గడిగొప్పుల సతీష్, ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం సిఐ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు, ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్, హాక్ ఐ యాప్, అభయ యాప్‌ల ఉపయోగంపై వివరించారు. మహిళల రక్షణ కోసం షీటీంలు పని చేస్తున్నాయని తెలిపారు. మహిళలు, విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడితే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదని అన్నారు. తాత్కలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, కష్టపడి చదివి ఉద్యోగాఉల సాధించాలని, సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే వాటి భారీన పడకుండా ఉండవచ్చని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థినీలు పోలీసులకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలో విజయం సాధిస్తాం

చందుర్తి, ప్రభాతవార్త.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. చందుర్తి మండలంలో మల్యాల, చందుర్తి గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలనను చూసి దేశ ప్రజలందరూ ఆకర్షిస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వేములవాడ నియోజక వర్గానికి వచ్చే వలసవాదులను తరిమికొట్టాలని అన్నారు. 1200 మంది ఆత్మ బలిదానాల తెలంగాణ ఇవాళ కెసిఆర్ పాలైందని అన్నారు. పెద్ద ఎత్తున కష్టపడి సాధించిన తెలంగాణలో ఈ దోపిడీ పాలనకు, ఈ కుటుంబ పాలనకు, ఈ అవినీతి పాలనకు, ఈవారసుల పాలనకు వ్యతిరేకంగా ఇవాళ ప్రజా సంగ్రామ యాత్ర ఈ రాష్ట్రంలో జరిగిందని అన్నారు. అవినీతిపై పెద్ద ఎత్తున పూర్వ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ నాయకత్వంలో ఇప్పటికే 1550 కిలోమీటర్లు ప్రజా సంగ్రామ యాత్ర పాదయాత్ర చేసి ప్రజానీకం అందరినీ కూడా చైతన్యవంతులను చేశారని అన్నారు. ప్రపంచంలోనే అగ్రగామి సభ్యులు ఉన్నటువంటి పార్టీ బిజెపి పార్టీ అని, ఈ పార్టీ తరుపున ఎన్నికల బరిలో నిలవడం అనేది సాధ్యం కానటువంటి అంశం అని, ఎన్నికల బరిలో ఒక వ్యక్తి నిలబడాలంటే ఆ ప్రాంతం పట్ల, ప్రజల పట్ల, ప్రజా సమస్యల పట్ల, ప్రభుత్వాల పట్ల, చిత్తశుద్ధితో ప్రశ్నించేటువంటి నాయకులకు బిజెపి అవకాశం ఇస్తుందని అన ఆనరు. ఈ బిజెపి పార్టీ వారసత్వ పార్టీ కాదని, వారసత్వానికి ఈ పార్టీలో తావు లేదని, పార్టీలో పని చేసిన వ్యక్తుల గురించి, వ్యక్తిత్వం గురించి ఆలోచించే పార్టీ ఈ బిజెపి పార్టీ అని అన్నారు. పార్టీ ఎవరికీ టిక్కెట్ ఇస్తుందో ఆ వ్యక్తి కొరకు అందరూ కలిసి పని చేసేటువంటి ఆస్కారం ఉంటదన్నారు. శక్తి కేంద్రం, బూత్ కమిటీ ఇన్‌ఛార్జిలతో కలిసి పార్టీని ముందుకు తీసుకుపోతామని అన్నారు. బిజెపి పార్టీలో చురుకుగా పని చేసే వ్యక్తులకు మాత్రమే టికెట్ ఇస్తుందని అన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కరం చూపాలి






## - జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను విజ్ఞప్తులకు సత్వర పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత శాఖ అధికారులను అదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 39 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుముల నుండి సమస్యల పరిష్కరానికి ప్రజావాణికి రావడం జరుగుతుందని వారి సమస్యల పరిష్కరం కోసం అధికారులు కృషి చేయాలని అన్నారు. సమస్యల పరిష్కరంలో క్షేత్ర స్థాయిలో విచారణ చేయడం జరుగుతుందని వాటిని పరిష్కం చేసి న్యాయం అందించాలని అన్నారు.పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే వివరణ అందించాలని అన్నారు. తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తు లిఖిత పూర్వకంగా వివరణ అందిజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, జిల్ల అధికారులు పాల్గోన్నారు.

# హైవేరోడ్డు నందు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని మంత్రికి వినతి



**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** దురుషేడ్, గోపాల్‌పూర్ రెండు గ్రామాలకు మధ్య హైవే రోడ్డుకు సంబంధించిన డ్రైనేజీ సమస్య బాగా ఉన్నందున సోమవారం మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్య గురించి హెచ్ఆర్ కే.హైవేకి సంబంధించిన అధికారులతో మాట్లాడి సీఈ మధుసూదన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే పనులు మొదలు పెట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దురుషేడ్ గ్రామ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు, గోపాల్‌పూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఊరడి మల్లారెడ్డి పాల్గొన్నారు.

# అధికారులు ప్రజావాణి సమస్యలను పరిష్కారం దిశగా అడుగులు వేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణికి వచ్చే సమస్యలను పరిష్కారం దిశగా అధికారులు అడుగులు వేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దివాకర్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజావాణిలో ప్రజల నుండి అందిన 21 ధరఖాస్తులు స్వీకరించి సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులు ప్రజావాణి నుండి వచ్చు ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపాలని,ప్రజావాణిపై ప్రజలకు ఒక నమ్మకం కలిగించే విధంగా అధికారులు పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వి.నరసింహారెడ్డి ఏసిపిని నియామకం

## - కమీషనర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ ఎల్.సుబ్బరాయుడు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పాటు చేయబోయే సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓగా వి.నరసింహారెడ్డి ఏసీపిని నియమించడం జరిగిందని తెలిపారు. ఏసీపీతో పాటు సిఐ ఎస్ సునీల్‌ని కూడా నియమించడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరుగుదల ఆందోళన కలిగిస్తున్నందున వాటికి అడ్డుకట్ట వేసేందుకు నూతనంగా రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరోను, కమీషనరేట్ల యందు సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్‌లను, జిల్లా స్థాయిలో సైబర్ సెక్యూరిటీ డెస్క్‌లను ఏర్పాటు చేయబోతున్నామని, ఈనెల 26న జరిగిన రాష్ట్రస్థాయి నెలవారి నేర సమీక్ష సమావేశంలో వీడియో నందు కాన్ఫరెన్స్ గౌరవ రాష్ట్ర పోలీస్ డీజీపీ తెలిపారు. సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నదని, దాని స్వతంత్ర సేవలు వీలైనంత త్వరలో కరింనగర్ ప్రజలకు అందు బాటులో కి తీసుకువస్తామన్నారు.



# క్రషర్స్ నిర్వహణపై అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు



**పాలకుర్తి, ప్రభాతవార్త:** మండలంలోని కన్నాల బోడగుట్ట క్రషర్ల నిర్వహణపై బామ్లానాయక్ తండా సర్పంచ్ రాజు నాయక్ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ జెరుణశ్రీకి ఫిర్యాదు చేశారు. ఇటీవల రామగుండం కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేసిన రాజు నాయక్ తాజాగా అడిషనల్ కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేయడం జరిగింది. కన్నాల బోడగుట్టలోని క్రషర్ స్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైటెన్షన్ వైర్లకు దగ్గరల్లో క్రషర్స్ ఉన్నాయని, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ క్రషర్ల నిర్వహణ ఇష్టారాజ్యంగా జరుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిత్యం వెలువడే దుమ్ము, దూళితో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, విద్యార్థుల చదువులు సాగడం లేదని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతులకు పంట నష్టం జరుగుతుందని, హైదరాబాద్‌కు వెళ్తున్న సుజల స్రవంతి వాటర్ పైప్‌లైన్ ప్రమాదకరంగా మారిందని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే క్రషర్స్‌పై తగిన చర్యలు తీసుకోవాలని రాజు నాయక్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన వారిలో పంచాయతీ పాలక వర్గం సభ్యులు శామ్యూల్, బూక్య రాజేష్, ఇస్లావత్ సమ్మయ్య ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని దనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌లు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్ ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అర్జిదారుని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుదారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.



# నోటరీ భూముల క్రమబద్ధీకరణకు అక్టోబర్ 31 వరకు గడువు

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా కేవలం నోటరీ ద్వారా కొనుగోలు చేసిన పట్టణ ప్రాంత వ్యవసాయేతర భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో ఎమ్ఎస్ నం.84 తేది 26 జులై 2023 ద్వారా వెసులుబాటు కల్పించినందున అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు.నగరపాలక సంస్థ,మున్సిపాలిటీల పరిధిలో నోటరీ భూములు కలిగి ఉన్నవారు మీ సేవ ద్వారా అక్టోబర్ 31వ తేది లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ప్రభుత్వం జారీచేసిన జీవో 84ను అనుసరిస్తూ,125 గజాల లోపు స్థలం కలిగి ఉన్న వారి నోటరీ ప్లాట్లను ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా రెగ్యులరైజ్ చేయడం జరుగుతుందని,125 గజాలు దాటిన వాటికి ప్రస్తుత సబ్ రిజిస్ట్రర్ మార్కెట్ వ్యాల్యుయేషన్ ప్రకారం స్టాంప్ డ్యూటీ,రూ.5 ఫెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ వివరించారు.మీసేవా ద్వారా ధరఖాస్తు చేసే సమయంలో నోటరీ డ్యాకుమెంట్‌తో పాటు ఆ భూమికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్లు,ఆస్తిపన్ను,కరెంటు బిల్లు,నీటి పన్ను చెల్లించిన రసీదులు,ఇతర ఆదారాలు ఉంటే వాటిని జత చేయాలని సూచించారు.నోటరీ భూముల క్రమబద్ధీకరణ వల్ల పూర్తి యాజమాన్య హక్కులు లభిస్తాయని,సులభంగా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చని,బ్యాంకు ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఉంటుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని నోటరీ ద్వారా కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణకు అర్హులైన వారందరూ నిర్ణీత గడువులోపు ధరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయాడానికి గ్రీవెన్స్‌డే కార్యక్రమం





## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** బాధితులకు సత్వర న్యాయం అందించడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల నుండి 17 దరఖాస్తులు,విజ్ఞప్తులను జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి భాదితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరంచాలని అదేశించారు.ఫ్రెండ్లీ పోలీస్ నిర్వహిస్తునే అసాఘింక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పి తెలిపారు.